# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 33 | సోమవారం 03-02-2025 | పేజీలు : 12 | వెల-6





## కూటమి ప్రభుత్వానికి సంక్షేమమే ముఖ్యం




**పుంగనూరు నియోజకవర్గంలో జనసేన సభ**

**సోమల గ్రామంలో జనంలోకి జనసేన సభ**

**హాజరైన నాగబాబు**

**పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా భయపడేది లేదంటూ వ్యాఖ్యలు**

కూటమి ప్రభుత్వానికి పగకంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. అందుకే ఎనిమిది నెలల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టారన్నారు. సోమలలో ఆదివారం జరిగిన 'జనంలోకి జనసేన' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకు కేవలం రూ.250 పింఛను పెంచడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. అదే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులు, వితంతువుల పింఛనును రూ.4వేలకు, దివ్యాంగులకు రెట్టింపు పెంచిందని గుర్తుచేశారు. 64 లక్షల మందికి రూ.20537 కోట్లను ఒకటో తేదీనే ఇస్తూ దేశంలోనే రికార్డు సాధించిందని చెప్పారు.

అమరావతి, పోలవరానికి నిధులు, 80 లక్షల మందికి దీపం, వంటగ్యాస్, రూ.361కోట్లు రోడ్ల రిపేరుకు, 16,347 మంది ఉపాధ్యాయులకు మెగా డీఎస్సీ, 6100 మంది పోలీసు ఉద్యోగాలకు ప్రభుత్వం చర్య తీసుకుందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టు.. చెత్తపన్ను రద్దు చేసిందని, ప్రజలకు ఉచిత ఇసుక ఇవ్వడంతోపాటూ

-మిగతా2లో



## దాదాగిరి.. దందాలు!

**ఇంకనూ ఆగని సెటిల్‌మెంట్లు**

**కూటమి సర్కారులోనూ ఇదే తీరు**

**కన్నెత్తిచూడని పోలీసులు**

**రౌడీలకు రాజకీయ రంగు**

**మళ్లీ భయపడుతున్న జనం**

**లా అండ్ ఆర్డర్‌కు సవాల్**

**7 నెలల్లో 70 మందిపై రౌడీషీట్**

**అయినా మారని తీరు**

**జిల్లాలో పెరుగుతున్న నేరాలు**

2లో

**సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి** 2లో




## నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల దందా!


**కృష్ణా యూనివర్సిటీ డిగ్రీ సర్టిఫికెట్లకు నకిలీ మకిలి**

**యువకులను మభ్యపెట్టి నకిలీ ధ్రువీకరణ పత్రాలు అంటకట్టిన ముఠా ..**

**ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు**

**కొత్తపేటలోని ఓ నెట్ సెంటర్‌లో తయారీ?**

**ప్రశ్నించిన యువకులకు బెదిరింపులు**



జగ్గుపిల్ల ఈశ్వర్ సాయి గణేష్ అనే విద్యార్థికి కృష్ణా? యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న కాకరపర్తి భావన్నారాయణ కాలేజీ(కేబీఎన్) పేరుతో డిగ్రీ సర్టిఫికెట్‌ను ముఠా అంటకట్టింది. గణేష్ ఒక్కరే కాకుండా అనేక మంది నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు పొందినట్టు తెలుస్తోంది. ఇందులో తమ తప్పేమీ లేదని, తమను మభ్యపెట్టడం వల్లనే డబ్బులు చెల్లించామని, పోలీసులకు అన్ని వాస్తవాలు చెబుతామని బాధితులు అంటున్నారు. కృష్ణా? యూనివర్సిటీనే కాకుండా ఐఎస్‌బీఎం యూనివర్సిటీ పేరుతోనూ యువకులకు డిగ్రీ సర్టిఫికెట్లు ఇచ్చినట్టుగా వెలుగుచూసింది. ఇంకా అనేక యూనివర్సిటీలకు చెందిన నకిలీ సర్టిఫికెట్లను పొందినట్టుగా విద్యార్థులు చెబుతున్నారు.

-మిగతా2లో



## ఢిల్లీని భ్రష్టుపట్టించారు

**న్యూఢిల్లీ, ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు**

స్వఛ్ఛభారత్‌లో దేశం దూసుకుపోతుంటే ఢిల్లీ మాత్రం మురికికూపంగా మారుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 1995లో హైదరాబాద్ ఎలా ఉండేదో ఆ పరిస్థితి నేడు ఢిల్లీ ఉందన్నారు. ఆదివారం ఢిల్లీలోని షహదారానియోజకవర్గంలోబీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. షహదారా ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం

-మిగతా2లో



**ఆప్ పాలనలో అభివృద్ధికి దూరమైన రాజధాని**

**పదేళ్లలో కనీసం ప్రజలకు తాగునీరూ ఇవ్వలేదు**

**1995 నాటి హైదరాబాద్‌లా ఇప్పటి ఢిల్లీ ఉంది**

**డబుల్ ఇంజన్ సర్కారు ఉండి ఉంటే వాషింగ్టన్, న్యూయార్క్‌ను తలదన్నేలా అభివృద్ధి చెందేది**

**ప్యాలెస్‌లు కట్టుకున్నవారిని ఇంటికి పంపించాలి**

**తెలుగు వారంతా బీజేపీకే ఓటేయాలి**

**ఢిల్లీ ప్రచార సభలో సీఎం చంద్రబాబు పిలుపు**

**తెలుగు వారికి తోడుగా ఉంటానని భరోసా**

**భూవివాదాలపై చేష్టలుడిగిన రెవెన్యూ**

**టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు డిసెంబరులో నిర్ణయం.. నేటికీ కార్యరూపం దాల్చని సీఎం ఆదేశం**

**అతిగతిలేని మదనపల్లె ఫైల్స్ దహనం కేసు**

**విశాఖ భూముల వ్యవహారమూ కంచికే**

**లోతైన విచారణ జరిగితే అధికారులు, వైసీపీ నేతల అక్రమాలు బట్టబయలు**

**అందుకే సీఎం ఆదేశాలు బుట్టదాఖలు?**

**అధికారుల తీరుపై సర్వత్రా అనుమానాలు**

**డిసెంబరు 12న కలెక్టర్ల సదస్సులో సీఎం ఆదేశం**

ముఖ్యమంత్రి ప్రకటించి రెండు నెలలు గడిచిపోయింది. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుపై రెవెన్యూ శాఖ ఇప్పటికీ స్పందించలేదు. గత ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాల్లో వైసీపీ నేతలతో పాటు రెవెన్యూ అధికారుల పాత్ర ఉన్నట్టు ఆరోపణలున్నాయి. ఇవేవీ బయటికి రాకుండా ఉండేందుకే కొందరు అధికారులు టాస్క్‌ఫోర్స్ ప్రతిపాదనను అడ్డుకుంటున్నట్టు తెలుస్తోంది.

**అమరావతి ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు**

గత డిసెంబరులో కలెక్టర్ల సదస్సు నిర్వహించింది రెవెన్యూ శాఖనే. ఈ సదస్సులో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలు, ఉమ్మడిగా తీసుకున్న నిర?యాల అమలు, తదుపరి కార్యాచరణ బాధ్యత ఆ శాఖదే. కానీ రెవెన్యూ

## టాస్క్ లేదు ఫోర్స్ లేదు




**సీఐనే బ్లాక్ మెయిల్ చేసిన నకిలీ విలేకర్ల ముఠా**

2లో



# దాదాగిరి..దందాలు!

జిల్లాలో రౌడీమూకలు రెచ్చిపోతు న్నాయి.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్ప డుతున్నాయి. అయినా పోలీసులు చూసీ చూడ నట్టు వదిలేస్తున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజమహేంద్రవరం కేంద్రంగా రౌడీ మూ కలు విచ్చలవిడిగా పెరిగాయి. నగరంలో ఒం టరిగా తిరగాలంటేనే భయప డేంతగా జనం వణికిపోయారు. అమ్మో రాజమహేంద్రవరం అ న్నారు. ఎందుకంటే ఎటు చూసినా బ్లేడ్ బ్యా చ్‌ల ఆగడాలే. కూటమి ప్రభుత్వం రావడంతో ఆ బ్లేడ్ బ్యాచ్‌ల ఆగడాలు తగ్గినా రౌడీమూకల ఆగడాలు మాత్రం అలాగే ఉన్నాయి. అయినా పోలీసులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు.

**రెచ్చిపోతున్న రౌడీమూకలు..** ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీకి సంబంధంలేని రౌడీషీటర్లు సైలెంట్‌గా ఉండగా గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ అండతో రెచ్చిపోయిన కొంత మంది మాత్రం ఇప్పటికీ చెలరేగిపోయి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాను అనేక ఘర్షణలకు కేంద్రంగా మార్చివేస్తున్నారు. లాండ్ ఆర్డర్‌కు సవాల్ చేస్తూ అన్ని అసాంఘిక కార్యకలాపాల్లో తలదూర్చి దందాలు చేస్తున్నారు. చిన్న తగాదా మొదలుకొని పెద్దపెద్ద సెటిల్‌మెంట్ల వరకు యథేఛగా రూల్స్‌ను బ్రేక్ చేస్తున్నారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా వీక్ చేస్తున్నారు. గత ఎన్ని కల్లో నగరంలో ఒకరిద్దరు రౌడీషీటర్లకు గట్టిదెబ్బతగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గొంతులో వెలక్కాయ పడినట్లయింది. ఇదంతా కేవలం నెలరోజులు మాత్రమే.. ఎం దుకంటే ఆ నెలా సైలెంట్ అయిన వారు అటుపై మళ్లీ తమ హవా కొనసాగించేందుకు తెరమీదకు వస్తున్నారు. కూటమి ప్రభుత్వం అ?ధికారంలో ఉన్నా చాపకింద నీరులా తమ కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నారు. రౌడీషీటర్ అనే ముద్రను తొలగించుకునేందుకు వారికి అండగా నిలిచిన పార్టీ పదవులను పొంది ప్రజల్లోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో రోడ్లపై పొడుచుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా చాలా మంది మహిళలను భయపెట్టిన చరిత్ర ఉన్న వాళ్ళు వాటిని చెరుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వారిలో ఉన్న నేర స్వభా వం వారిని ఊరకనే ఉండనివ్వదు కాబట్టి అడ పాదడపా అసాంఘిక పనులు చేసుకుంటూ మళ్లీ తెరపైకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల వైసీపీకి చెందిన రౌడీషీటరు ఒక మహిళను ట్రాప్ చేశారు. ఆ మహిళ చేత ఆమె కుటుంబంలో చిచ్చుపెట్టించి గందరగోళం స ృష్టించాడు. చివరికి ఆమెకు ఆమె భర్తకు మధ్య పెద్ద ఆగాధం స ృష్టించాడు. ఇటువంటి వారిని అరికట్టడంతో కూటమి ప్రభుత్వం ఊదాసీనంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. కూ టమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజమహేంద్రవరంలో కొత్తగా సుమారు 70 మం దిపై రౌడీషీట్ ఓపెన్ చేశారు. కానీ గత ఐదే ళ్లలో విచ్చలవిడిగా వ్యవహరించిన వారిపై చర్యలు కానరావడం లేదు. దీంతో రౌడీ మూక లు రెచ్చిపోతున్నాయి..మళ్లీ రోడ్డెక్కుతున్నాయి.

# టాస్క్ లేదు ఫోర్స్ లేదు

అధికారులు తమకు ఆ సమావేశపు నిర?యాలతో సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను అమలు చేయడం లేదు. కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర?యాల మినిట్స్‌లోనూ ఈ అంశం ప్రస్తావన లేదు. అంటే.. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు గురించి రెవెన్యూ శాఖతో పాటు ప్రభుత్వం మరచిపోయినట్లేనా? ఇలాగైతే భూముల అక్రమాల్లో నేతలు, అధికారుల దోపిడీ గుట్టు రట్టయ్యేదెలా? ఎవరి పాత్ర ఏమిటో ఎలా తెలుస్తుంది? ఇదంతా జరగడం ఇష్టం లేకనే రెవెన్యూ శాఖ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు అంశాన్ని పక్కన పెట్టేసిందా? కొన్ని పరిణామాలను విశ్లేషిస్తే ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం వస్తోంది.

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తొలి రోజుల్లో.. గత ఏడాది జూలై 21వ తేదీ అర్ధరాత్రి ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆఫీసుకు దుండగులు నిప్పుపెట్టిన సంగతి తెలిసిందే. అసైన్డ్ భూ ముల దోపిడీ బయటకు రాకుండా ఉండేందుకు రెవెన్యూ రికార్డులను బూడిద చేసేందుకు కుట్రపూరితంగా అగ్గిరాజేశారు. ఆ తర్వాత అగ్నిప్రమాదం జరిగిందని నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ సంఘటనపై రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్‌పీ సిసోడియా మదనపల్లెకు వెళ్లి విచారించారు. ఆ తర్వాతే రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్, ఇనాం, షరతుగల పట్టా భూముల అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులతో ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి విచారణ చేయించింది. 10 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను గత జగన్ ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ చేయగా, అందులో 5.50 లక్షల ఎకరాలను జీఓ 596కి విరుద్ధంగా నిషే?ధిత జాబితా నుంచి బయటకు తీశారని విచారణలో బయటపడింది.

**ప్రతిపాదన బుట్టదాఖలు** భూ అక్రమాల పరిధి భారీగా ఉండటంతో ఈ అంశంపై గత ఏడాది డిసెంబరులో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రధానంగా చర్చ జరిగింది. భూ దోపిడీకి పాల్పడిన వైసీపీ నేతలు, అధికారుల గుట్టు బయటకు తీసేందుకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, ఎస్పీ, జాయిట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ), డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (డీఎస్పీ), ఇతర రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. సాధారణంగా సీఎం ఆదేశాలపై రెవెన్యూ శాఖ వెంటనే స్పందించి అమల్లోకి తీసుకొస్తూ ఆదేశాలు ఇవ్వాలి. కానీ రెండు నెలలవుతున్నా సీఎం ఆదేశాలకు అతీగతీ లేదు. టాస్క్ లేదు. ఫోర్స్ లేదు. కలెక్టర్ల సమావేశంలో తీసుకున్న నిర?యాల అమలుకు సంబంధించిన మినిట్స్‌లోనూ ఈ అంశం ప్రస్తావన తీసుకురాలేదని తెలిసింది. అంటే.. టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్న సీఎం ఆదేశాలను రెవెన్యూశాఖ అజెండా నుంచి తప్పించినట్లు తెలుస్తోంది. మరోవైపు సీఎం కార్యాలయం కూడా దీనిపై ఇప్పటి వరకు ఆరా తీయలేదని తెలిసింది. దీంతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదన బుట్టదాఖలైంది.

**అక్రమాల్లో అధికారుల పాత్ర** రెవెన్యూశాఖ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు విషయంలో ఎందుకిలా వ్యవహరిస్తోందన్న అనుమానాలు లేకపోలేదు. ఇందు కు అనేక కారణాలున్నాయి. గత ప్రభుత్వంలో జరిగిన భూముల అక్రమాల్లో వైసీపీ నేతల భాగస్వామ్యం ఎంతుం దో.. అంతకంటే ఎక్కువగానే రెవెన్యూ అధికారుల పాత్ర ఉంది. తహసీల్దార్లు, ఆర్‌డీఓ స్థాయి అధికారులు, కలెక్టర్లుగా పనిచేసిన కొందరు ఐఏఎస‌ల పాత్ర కూడా ఉందన్న ఆరోపణలున్నాయి. ఆర్‌డీఓలుగా డిప్యూటీ కలెక్టర్లు ఉన్నారు. వారి ప్రమేయం లేకుండా, కలెక్టర్ల ఆమోదం లేకుండా అసైన్డ్ భూములను జీఓ 596కి విరుద్ధంగా నిషేధిత జాబితా నుంచి తీయలేరు. అంటే.. అక్రమంగా నిషేధిత జాబితా నుంచి బయటకు తీసిన 5 లక్షల ఎకరాల వ్యవహారంలో అనేక మంది ఆర్‌డీఓలు, సీనియర్ అధికారుల పాత్ర ఉంది. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విచారణ చేస్తే, ఆనాటి పాపాల్లో భాగస్వాములైనవారి మెడకు చుట్టుకుంటుంది. రాజకీయ నేతలు ఇరుక్కుంటారు. ఇది ఇప్పుడున్న రెవెన్యూ అధికారులకు ఇష్టం లేదని తెలుస్తోంది. భూ అక్రమం కేసులో ఒకనేత, అధికారిని టచ్ చేస్తే వారికి శత్రువులై పోతామనో లేక అది ఒకరి నుంచి మరొకరికి అంటుకొని మొత్తంగా ఇటు నేతలు, అటు అధికారయంత్రాంగం ఇబ్బంది పాలవుతారన్న ఆందోళనతోనో కొందరు సీనియర్ అధికారుల ఒత్తిడితో టాస్క్‌ఫోర్స్ అంశాన్ని బుట్టదాఖలు చేసినట్లు తెలుస్తోంది. నిజానికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైతే రాష్ట్రస్థాయిలో జీఓ 596 నుంచే విచారణ చేపట్టాలి. అప్పుడు నాటి రెవెన్యూ ఉన్నతాధికారుల నుంచి మండల త హసీల్దార్ల వరకు విచారణ ఎదుర్కోవాలి. ఈ పరిణామాలన్నీ కళ్లముందు కనిపించే కొందరు సీనియర్ అధికారులు అడ్డుకున్నారన్న ప్రచారం ఉంది.

**అతీగతీ లేని కేసులు** మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆఫీసుకు నిప్పు పెట్టిన సంఘటన గత ఏడాది జూలైలో జరిగింది. వెంటనే సీఐడీ విచారణకు ఆదేశించారు. నేటికి ఎనిమిది నెలలవుతోంది. ఈ కేసులో పెద్ద పురోగతి లేదు. సంఘటన జరిగిన వెంటనే నాటి ఆర్డీఓ, మాజీ ఆర్డీఓను సస్పెండ్ చేశారు. తర్వాత కేసు విచారణలో సీఐడీ కొత్తగా ఏం సాధించిందో ఎవరికీ తెలియడం లేదు. మరోవైపు విశాఖలో భూ కుంభకోణాలే లేవని, ప్రభుత్వ, అసైన్డ్ భూములు సురక్షితమని జిల్లా కలెక్టర్ గత ఏడాది డిసెంబరులోనే నివేదించారు. వైసీపీ పెద్దలు, కొందరు బడా అధికారులు అసైన్డ్, ఇనాం భూములను చేజిక్కించుకున్న ఉదంతాలేవీ బయటకు రాలేదు. అసలు ఎలాంటి అక్రమాలూ జరగలేదని నివేదించారు.

## ముహూర్తాలకు వేళాయె..

- **మాఘమాసంలో మోగనున్న పెళ్లి భాజాలు**
- **మే 23 వరకు శుభఘడియలు**
- **కిటకిటలాడుతున్న వస్త్ర దుకాణాలు**
- **ముందస్తుగా కల్యాణ మండపాలు బుకింగ్**
- **ఫంక్షన్ హాల్స్ నుంచి భోజనాల వరకు అన్నీ ప్యాకేజీలే**
- **ఎట్రాక్షన్ కోసం పాత కాలపు సాంప్రదాయాలు**

మాఘమాసంలో పెళ్లి ముహూర్తాలు ఆదివారం నుంచి మొదలయ్యాయి. ఎవరిని కదిలించినా మాఘమాసం పెళ్లి ముహూర్తాల్లోనే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మే 23 వరకు ముహూర్తాలు ఉన్నాయి. మళ్లీ మే 28న జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది. దీంతో జిల్లాలో పెళ్లి సందడి మొదలైంది. వీటి కోసం ఇప్పటికే ఫంక్షన్‌హాళ్ల నుంచి మొదలుకొని క్యాటరింగ్, పెళ్లి మండపాలు, బ్యాండ్ మేళాలు, పురోహితుల వరకు బుకింగ్‌లు జరిగిపోతున్నాయి. ఆభరణాలు, బట్టల దుకాణాల్లో పెళ్లిసందడి మొదలైంది. మరోవైపు హంగామా... ఆరాటోలు... మూడుముళ్ల బంధం మూడు తరాలు చెప్పుకునే విధంగా ఖర్చుకు వెనుకాడడం లేదు. ఎట్రాక్షన్ కోసం పాత కాలపు సంప్రదాయాలను చూపుతున్నారు. ప్రత్యేకతను చాటుకోవడానికి వివాహ వేడుకల్లో కొత్తకొత్త అంశాలు చేరుస్తున్నారు. వెడ్డింగ్ కార్డు నుంచి భోజనాల ప్లేట్ల వరకు ఏకోఫ్రెండ్లీని జత చేస్తున్నారు. ఇక భారీ సెట్టింగ్‌లు... డ్యాన్స్‌లు.... సంగీతం... అతిథులకు పోటీలు.... పెరిగిపోతున్నాయి. ఒకప్పుడు పెళ్లిని ఆరురోజుల పాటు జరిపించేవారు. ఇప్పుడు అర రోజుకు పరిమితం చేశారు. ఆకాశమంత పందిరి వేసి పెళ్లికొడుకు బంధువులు ఇరువురు ఒకేచోట ఏదో ఒక ఫంక్షన్ హాల్‌లో పెళ్లిళ్లను మాత్రం అరరోజులోనే పూర్తి చేస్తున్నారు. గతంలో పెళ్లి ఉందంటే బంధుమిత్రులందరూ కలిసి వారం రోజుల పాటు ఇంట్లో సందడి చేస్తూ అందరు కలిసి వంటలు చేయడం వంట వాళ్లు వస్తే వారికి సహాయం చేయడం జరిగేది. కానీ ఇప్పుడు అంతా క్యాటరింగ్ పద్ధతే వచ్చింది.

**ముహూర్తాల మాఘమాసం...** మాఘమాసం ముహూర్తాల మాసంగా చెప్పుకోవచ్చు. చంద్రమానం ప్రకారం 11వ మాసంగా మాఘమాసం మొదలవుతుంది. కార్తీక మాసంలో దీపారాధాన ఎంత ప్రాముఖ్యత ఉంటుందో మాఘమాసంలో స్నానాలకు అంత ప్రాధాన్యం ఉంటుంది. సూర్యభగవానుడికి పూజలు చేయడం విశిష్టమైంది. అంతేకాకుండా మాఘమాసంలో రథసప్తమి, శ్రీపంచమి, వరుణషష్టి, భీష్మాష్టమి, భీష్మా ఏకాదశి, పూరి?మతో పాటు పలు దివ్యమైన ముహూర్తాలు ఉన్నాయి. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వధూవరుల జన్మ నక్షత్ర బలం ఆధారంగా ముహూర్తాలు ఎక్కువగానే ఉన్నాయి.

ఫిబ్రవరిలో 2, 6, 7, 8, 12, 13, 14, 15, 16, 20, 22, 23 మార్చి మాసంలో 1, 2, 6, 7, 12, 14, 15, 16,

ఏప్రిల్‌లో 9, 10, 11, 12, 13, 16, 18, 20, 23 (29, 30, వైశాఖం) మేలో 1, 7, 8, 9, 10, 11, 14, 15, 16, 17, 18, 21, 22, 23 (28 జ్యేష్ఠమాసం) తేదీలో మంచి ముహూర్తాలు ఉన్నాయి.

**స్టేటస్ సింబల్‌గా వేడుకలు** సాంప్రదాయబద్ధంగా సాగిపోయే పెళ్లివేడుక స్టేటస్‌కు సింబల్‌గా మారింది. పెళ్లి కూడా ఒక వ్యాపారంలో భాగంగా సంతరించుకుంది. పెళ్లి కూతురు ధరించే దుస్తుల దగ్గర నుంచి ఆమెను అత్తవారింటికి పంపే వరకు, పెళ్లి కొడుకుకు కావాల్సిన వస్తువులను, మండపం అలంకరణలను ఇలా ప్రతీ ఒక్కటి చేసి పెట్టడానికి ఎన్నో సంస్థలు వచ్చాయి. ఇప్పుడు ఒక పెళ్లి ఖర్చు రూ. 20 లక్షల నుంచి రూ. 50లక్షల వరకు కూడా అవుతోంది. పెళ్లి పనులు చేసి పెట్టేందుకు మనుషులు రెడిమేడ్‌గా లభిస్తున్నారు. చివరకు పెళ్లి కూతురు బంధువులు పట్టుకురావాల్సిన పెళ్లి వస్తువులు కూడా రెడిమేడ్‌గా వచ్చే అమ్మాయిలే రకరకాల వస్త్రాలు ధరించి మోసుకెళ్లడం జరుగుతుంది.



**పల్లకీలు, గుర్రపు బగ్గీలు...** పాతకాలంలో పెళ్లి కూతురును పల్లకిలో, పెళ్లి కొడుకును గుర్రంపైన ఊరేగించే వారు. మధ్య కాలంలో అవి అంతరించిపోయాయి. ప్రస్తుతం పెళ్లిల్లో ప్రత్యేకతగా ఉండడం కోసం మళ్లీ పల్లకిల్లో పెళ్లి కూతురును, గుర్రం బగ్గిల్లో పెళ్లి కొడుకు, పాత కాలపు జీబు, కార్లను మళ్లీ ఉపయోగంలోకి తీసుకువస్తున్నారు. మరికొందరు కేరళ, గుజరాతీ పద్ధతులను కూడా ఉపయోగిస్తున్నారు. కేరళ వాయిద్యం, అక్కడి న ృత్యాలు, మార్వాడి వేషాధారణలతో ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

**ప్యాకేజీలతోనే పెళ్లిళ్లు...** పెళ్లంటే బోలెడన్ని పనులు.. బంధువులు ఉండడానికి ఏర్పాట్లతో తలమునకలు.. భోజనాలు... ఇతర పనులకోసం పరుగులెత్తే పరిస్థితి. ముహూర్తం రోజు దగ్గర పడితే మరీ హడావుడి ఒకప్పుడు ఉండేది. కానీ మారుతున్న కాలంతో పాటు పెళ్లి పనులు మారిపోయాయి. కూర్చున్న చోటే ఒక్క ఫోన్‌కాల్‌తో పనులన్నీ ప్యాకేజీ రూపంలో మ్యారెజ్ ప్లానర్స్ సిద్ధం చేసి పెడతారు. మన హంగామాకు తగ్గట్టుగా మ్యారేజ్ ప్లానర్స్ వివిధరకాల ప్యాకేజీలను అందిస్తున్నారు. పెళ్లికి కావాల్సిన ఏర్పాట్లన్నీ చేసిపెడితే సర్వీస్ చార్జీ చెల్లిస్తే సరిపోతుంది. పెళ్లి వేడుకను నిర్వహించడానికి వచ్చిన సంస్థలు ఇప్పుడు కోట్లలోనే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. పెళ్లిపందిరి నుంచి భోజనాలు, ఫుడ్ స్టాల్స్, వెడ్డింగ్ కార్డ్స్, పెళ్లి ఫొటోలు, ఊరేగింపుతోపాటు పెళ్లికి కావాల్సిన బట్టలు డిజైన్ చేస్తుంటారు. నగలేకాదు అబ్బాయి అమ్మాయిలకు వేసుకోవాల్సిన నగలు, రింగ్స్, మెహందీ, చివరకు చెప్పులను కూడా వారే ఎంపిక చేస్తున్నారు. మ్యారేజ్ ప్లానర్స్ వివిధ రకాల కళాకారులను కూడా పెళ్లిలో ఉపయోగిస్తున్నారు. గతంలో పెళ్లిళ్లను కల్యాణమండపాల్లోనే నిర్వహించేవారు ఆ పరిస్థితి కూడామారి పోయింది. మైదాన ప్రాంతంలో రకరకాల సెట్టింగ్‌లను వేస్తున్నారు. పెళ్లిల్లో మహిళలు పాటలుపాడడం డ్యాన్సులు చేయడం వంటివి నిర్వహిస్తున్నారు. ఎంత వైభవంగా పెళ్లి జరిపించా లన్నా వీరు సిద్ధంగా ఉంటారు. భోజనాల విషయానికి వస్తే బాస్మతి బియ్యంతో బిర్యానీ, మటన్, చికెన్, స్వీట్‌తోపాటు వివిధ ఆహార పదార్థాలతో ప్లేట్ పూర్తిగా నిండి పోతుంది. భోజనం ముగిసిన తరువాత రకరకాల సూప్‌లు, రకరకాల చిరు తిళ్ల స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

**ఫొటో జ్ఞాపకాలకు లక్షల్లో ఖర్చు** ప్రతీ కుటుంబంలో పెళ్లి అనేది ఒక ముఖ్యమైన వేడుక ఘట్టం... అలాంటి ముఖ్య తంతును మధుర స్మ ృతులను భద్రపరిచేది ఫొటో ఆల్బమ్. ఇప్పుడు పెళ్లి పుస్తకంగా మన ముందుకు వచ్చింది. వెడ్డింగ్ ఫొటో గ్రఫీ ఒక ప్రత్యేకతగా నిలిచింది. ఎన్నో జ్ఞాపకాలను పెళ్లిలో చేసే సందడిని సైతం అదుతేంగా చిత్రీకరించి ఫొటో ఆల్బమ్స్ రూపంలో అందిస్తున్నారు. కేవలం వధూవరుల పెళ్లి తతంగమే కాకుండా వేడుకకు వచ్చిన బంధుమిత్రుల బావోద్వేగాలను సైతం అందంగా చిత్రీకరిస్తున్నారు. ప్రీవెడ్డింగ్ షూట్ పేరుతో వివిధ ప్రాంతాలకు వెళ్లి వధూవరుల ఫొటోలు తీయించుకుంటున్నారు. ఒక్కపెళ్లి వేడుక ఫొటోల ఆల్బమ్‌కు లక్ష రూపాయల నుంచి రూ.3 లక్షల వరకు కూడా ఖర్చు చేస్తున్నారు.

**దూరమవుతున్న ఆప్యాయతలు...** పెళ్లి స్టేటస్ సింబల్‌గా మారిపోయిన క్రమంలోనే బంధుత్వాలు కూడా దూరమైపోతున్నాయి. సమయానికి పెళ్లి వేడుకకు వచ్చి వెళ్లిపోతున్న బంధుత్వాలే కనిపిస్తున్నాయి. అక్కాచెల్లెళ్ల ఆప్యాయతలు, అన్నదమ్ముల ఆనందాలు, బావ మరదళ్ల చిలిపిమాటలు, వదిన మరదళ్ల సరదాలు, మామ, తాత, బావ, మనవడు ఇలాంటి పిలుపులే ఇప్పుడు పెళ్లిల్లో వినిపించకుండాపోతున్నాయి. లక్షలు ఖర్చు చేసి ఆరాటోలు చేస్తున్నా ఆప్యాయతలను మాత్రం హ ృదయాల్లో నిలుపుకోలేకపోతున్నారు.

## 'కూటమి' ప్రభుత్వానికి సంక్షేమమే ముఖ్యం

20 ప్రముఖ కంపెనీలు, రాష్ట్రంలో రూ.6.33 లక్షల కోట్లు ఖర్చు చేసి 4లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీ తీర్మానం చేసిందని గుర్తుచేశారు. విశాఖ రైల్వే జోన్‌కు 52 ఎకరాల స్థల సేకరణ, ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణకు రూ.11440 కోట్ల కేటాయింపు, విశాఖ సీసీఎసలో 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు, 119 అన్నా క్యాంటీన్ల ప్రారంభం తదితర అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అంటేనే అరాచకానికి మారు పేరని విమర్శించారు. ఆయన దౌర్జన్యాలు, దోపిడీలు పుంగనూరు నియోజకవర్గంలో మార్మోగుతున్నాయని నాగబాబు మండిపడ్డారు. అందువల్లే ఎమ్మెల్యేగా గెలిచినా ఆయన నియోజకవర్గంలోకి ధైర్యంగా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో టిడ్కో చైర్మన్ అజయ్‌కుమార్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన నాయకులు హరిప్రసాద్, కిరణ్‌రాయల్, వేణుగోపాల్‌రెడ్డి, పగడాల రమణ, సుభాషిణి, రాందాసచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల దందా!

ముఠా సూత్రధారి ఉపాధ్యాయుడు..

కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్‌లోని ఓ నెట్ సెంటర్ కేంద్రంగా ఈ బాగోతం నిర్వహిస్తున్నట్టు విద్యార్థులు చెబుతున్నారు. నకిలీ సర్టిఫికెట్ల ముఠా సూత్రధారుడు గతంలో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసినట్టు తెలుస్తోంది. గతంలో వన్‌టౌన్‌లోని రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి కామన్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాల లీక్‌లో కూడా ఇతను సూత్రధారి అని తెలుస్తోంది. ఏ డిగ్రీ కావాలన్నా ఇట్టే తయారు చేసి ఇచ్చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. తమకు మాత్రం ఒరిజినల్ యూనివర్సిటీ సర్టిఫికెట్ అని చెప్పి డబ్బులు తీసుకున్నారని బాధితులు చెబుతున్నారు. ఇందుకు గాను ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.60 వేల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేశారని చెబుతున్నారు. తమ చేతికి వచ్చిన సర్టిఫికెట్లు నకిలీవని తేలడంతో మోసపోయిన విషయం అర్థమైందని అంటున్నారు. తమను మభ్యపెట్టి నకిలీ ధ్రువీకరణ పత్రాలు అంటకట్టారని వాపోతున్నారు.

**పంజా సెంటర్‌కు చెందిన వ్యక్తి ప్రధాన సూత్రధారి** నకిలీ సర్టిఫికెట్ల ప్రధాన సూత్రధారి పంజా సెంటర్‌లో ఉంటున్నట్లు సమాచారం. ఇతను పలు సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఐడీ కార్డు తగిలించుకుని హవా సాగిస్తున్నాడని సమాచారం. ఇతని సోదరుడు ఒకరు పోలీసు శాఖలో పనిచేస్తుండడంతో అతని పేరు చెప్పి తనను నకిలీ సర్టిఫికెట్ల గురించి అడిగిన వారిపై బెదిరింపులకు దిగుతున్నాడని విద్యార్థులు చెబుతున్నారు.

**నకిలీవి అని తేల్చిన కేబీఎన్ యాజమాన్యం, క ృషా? యూనివర్సిటీ** జగ్గుపిళ్ల ఈశ్వర్ సాయి గణేష్‌కు కేబీఎన్ కాలేజీ పేరిట జారీ అయిన డిగ్రీ సర్టిఫికెట్‌పై కాలేజీ యాజమాన్యాన్ని వివరణ కోరగా నకిలీవని తెలిపింది. దీనిపై క ృషా? యూనివర్సిటీ అధికారులను వివరణ కోరగా నకిలీ సర్టిఫికెట్ అని వారు కూడా తేల్చి చెప్పారు.

## ఢిల్లీని భ్రష్టుపట్టించారు

పదేళ్లు అధికారంలోకి ఉన్నప్పటికీ ప్రజలకు స్వఛమైన తాగునీరు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఢిల్లీ అభివ ృద్ధి బాట పట్టాలన్నా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నా బీజేపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు అవసరాన్ని ఇంటింటికీ వెళ్లి వివరించాల్సిన బాధ్యత తెలుగు తమ్ముళ్లు, చెల్లెళ్లపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నాశనం చేసిందని, కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో బీజేపీ గెలుపు దేశ చరిత్రకు ఒక మలుపు అన్నారు. అధికారం కోసం కాదు... ప్రజాసేవ కోసం రాజకీయాలు చేయాలని అన్నారు. ఆయారాం, గయారాంలు కాదు.. సుస్థిర పాలన అందించాలని, ప్యాలెసలు కట్టుకునేవారిని కాదు... ప్రజలకు చిత్తశుద్ధితో సేవచేసేవారిని ఎన్నుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 'దేశ రాజధాని అయిన ఢిల్లీ సమస్యల వలయంలో చిక్కుకుపోయి అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఒక్కప్పుడు బిహార్ నుంచి ఇక్కడికి ఉపాధికి వచ్చేవారు. కానీ ఇప్పుడు ఇక్కడి పాలకుల తీరుతో యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, హైదరాబాద్ వెళ్తున్నారు.

## సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే
## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**తెలంగాణలో కులగణన సర్వే**

**నేడు మంత్రివర్గ ఉపసంఘానికి సర్వే నివేదిక సమర్పించిన ప్రణాళిక సంఘం**

**రాహుల్ ఆశయం మేరకు కులగణన సర్వే చేపట్టామన్న ఉత్తమ్ కుమార్**

**దేశంలో ఎక్కడా ఇటువంటి సర్వే జరగలేదని వెల్లడి**

తెలంగాణలో కులగణన, సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం తెలిసిందే. ప్రణాళిక సంఘం నేడు సర్వే నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందించింది. 3.54 కోట్ల మందిని సర్వే చేసి ఈ నివేదిక రూపొందించినట్టు ప్రణాళిక సంఘం అధికారులు తెలిపారు. 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసినట్టు వివరించారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదని వెల్లడించారు. బీసీ జనాభా 55.85 శాతం ఉన్నట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ ఉపసంఘానికి కులగణన సర్వే నివేదిక అందిందని వెల్లడించారు. దేశంలో ఎక్కడా ఇటువంటి సర్వే జరగలేదని చెప్పారు. ఇంత భారీ ప్రక్రియను సజావుగా, కచ్చితత్వంతో నిర్వహించినందుకు సీఎస్ శాంతికుమారి, ఇతర ఐఏఎస్ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు, సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. 50 రోజుల్లోనే సర్వే పూర్తి చేశామని, కులగణన సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామని తెలిపారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సామాజిక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు. దేశంలో బీసీ జనాభా లెక్కించాలనేది రాహుల్ ఆశయమని అన్నారు. సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే అని, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని వెల్లడించారు.

## సీఐనే బ్లాక్ మెయిల్ చేసిన నకిలీ విలేకర్ల ముఠా

నల్గొండ జిల్లాలో నకిలీ విలేకర్ల ముఠా ఒకటి పోలీసులను టార్గెట్ చేసింది. అక్రమాలు బయటపెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. వీరి డిమాండ్లకు ఓ సీఐ తలొగ్గడం గమనార్హం. రూ.5 లక్షలు ఇవ్వాలని సదరు ముఠా డిమాండ్ చేయగా.. వారి ఆగడాలు తట్టుకోలేక సీఐ తన మిత్రుడి ద్వారా రూ 1.10 లక్షలు ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆ ముఠా బెదిరింపులు ఆగలేదు. తాము డిమాండ్ చేసిన సొమ్ములో మిగతా రూ.4 లక్షలు ఇవ్వాలంటూ వేధించడం ప్రారంభించింది. ఈ ముఠా ఆగడాలు భరించలేక సదరు సీఐ తన శాఖలోని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆ ముఠాలోని ఒక నకిలీ విలేకరిని అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## పెళ్లి వేదికపై వరుడి డ్యాన్స్..
## చిరాకేసి పెళ్లి రద్దు చేసిన వధువు తండ్రి

పెళ్లిలో బంధుమిత్రులు సరదాగా డ్యాన్స్ చేయడం మామూలే.. హుషారైన పాట వినిపిస్తే డ్యాన్స్ రానివాళ్లు కూడా తోచినట్టు కాలు కదుపుతారు. కాబోయే వధూవరులతోనూ డ్యాన్స్ చేయించాలని స్నేహితులు ప్రయత్నిస్తుంటారు. ఢిల్లీలోని ఓ వివాహ వేడుకలోనూ ఇలాగే స్నేహితులు పిలవడంతో పెళ్లికొడుకు వారితో పాటు స్టెప్పులేశాడు. బాలీవుడ్ లో ఒకప్పుడు ఉర్రూతలూగించిన 'ఛోళీకే పీఛే క్యాహై..' పాటకు పెళ్లికొడుకు డ్యాన్స్ చేయడం చూసి అతిథులు నవ్వుకున్నారు. సరదాగా సాగిన ఈ సన్నివేశం వధువు తండ్రికి మాత్రం చిరాకు తెప్పించింది. 'ఛీ ఛీ.. ఆ పాటేంటి, నీ డ్యాన్స్ ఏంటి' అని మండిపడుతూ పెళ్లిని రద్దు చేశాడు. ఇలాంటి పాటకు రోడ్డు మీద తైతక్కలాడే వ్యక్తికి తన కూతురును ఇచ్చి పెళ్లి చేయలేనని తేల్చిచెప్పాడు. ఆ తర్వాత ఎవరు ఎంతగా సర్దిచెప్పాలని చూసినా ఆయన వినిపించుకోలేదు. తండ్రి నిర?యంతో చేసేదేంలేక వధువు కన్నీళ్లతో వేదిక దిగిపోయింది. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ ను షేర్ చేస్తూ.. వధువు తండ్రి చేసింది కరెక్టే, పెళ్లి రద్దు చేయకుంటే రోజూ ఆ డ్యాన్స్ చూడాల్సి వచ్చేదని కొందరు, ఇది అరేంజ్ డ్ మ్యారేజ్ కాదు, ఎలిమినేషన్ రౌండ్ జరుగుతోందని మరొకరు కామెంట్ చేశారు. ఇంకొకరు మాత్రం పెళ్లికొడుకును సమర్థిస్తూ.. ఛోళీకే పీఛే సాంగ్ కు ఉన్న ఊపు అలాంటిది, ఆ పాట ప్లే చేస్తుంటే ఎవరైనా సరే డ్యాన్స్ చేయాల్సిందే. నా పెళ్లిలో ఆ పాట పెడితే నేను కూడా డ్యాన్స్ చేస్తానని కామెంట్ చేశారు.

# మనోహరుడు శ్రీమహావిష్ణువు



**మంత్రాలయం ఫిబ్రవరి02 పల్లె వెలుగు (ప్రతినిధి)** అన్నమాచార్య రచించిన "నిగమ నిగమాంత వరి?త మనోహర రూపా నగరాజ ధరుడా శ్రీనారాయణా" అనే కీర్తన లో "నగరాజ" అనే పదాన్ని సమర్థిస్తూ శివుడని అనిపించినప్పటికీ, ఈ కీర్తనను వైష?వ కీర్తనగా భావించాలి. కీర్తన యొక్క అర్థం వివరణ కోసం

**కీర్తనలో వర్ణించిన పదాలు:** 1.నిగమ నిగమాంత వర్ణిత"

అర్థం:నిగమాలు (వేదాలు) మరియు నిగమాంతాలు (వేదాలకు సంబంధించిన శాస్త్రాలు) వరి?ంచిన, అంటే అవి వేదాలకు సంబంధించిన ప్రత్యేకమైన సత్యాలను ప్రతిబింబించే వ్యక్తి అని చెప్పడం. 2.మనోహర రూపా దీని అర్థం ఎంతో అందమైన రూపం ఉన్నవాడు."మనోహర" అంటే అందమైన, ఆకర్షణీయమైన. "నగరాజ"అర్థం: ఇక్కడ "నగరాజ" అంటే సత్యం, గొప్పతనంలో ప్రముఖుడు అని అర్థం. ఇది శివుడు లేదా దైవం అనే భావనకి సంబంధించి కాకుండా, ఏదైనా ప్రత్యేకమైన, విశిష్టమైన వ్యక్తి లేదా దైవం అని అనుకోవచ్చు."ధరుడా" అర్థం: కలిగి ఉన్నవాడు. ఈసందరరేలో, "ధరుడా" అనగా "దైవంగా ఉన్నవాడు" అని అర్థం. శ్రీనారాయణా"అర్థమిది వైష?వ దైవం శ్రీనారాయణ లేదా నరసింహుని సూచిస్తుంది. కీర్తన మొత్తం అర్థం ఈకీర్తనలో, అన్న మాచార్య గారు నిగమాలు మరి యు వేదాలు వరి?ంచిన అత్యంత అందమైన రూపమున్న దైవాన్ని పాడుతున్నారు. ఈదైవం "నగరాజ" అని చెప్పబడింది, అంటే ఇది శివుడి లేదా ఇతర దైవం అనే భావనను సూచిం చకుండా, "ధరుడా" అనే పదం తో ఈ దైవం విశేషముగా ఉన్న వాడని భావించవచ్చు. ఈ కీర్తన "శ్రీనారాయణా" అనే వైష?వ దైవాన్ని గురించినది, అంటే శ్రీనారాయణుడిని లేదా విషు?వును ఉద్దేశించినది. సారాంశం:"నిగమ నిగమాంత వరి?త మనోహర రూపా నగరాజ ధరుడా శ్రీనారాయణా" అనే కీర్తనలో "నగరాజ" అనేది శివుడిని సూచించకపోవచ్చు. ఇది వైష?వ దైవం శ్రీనారాయణుడిని సూచించి, అందమైన రూపముతో కూడిన, వేదాలలో వరి?ంచబడిన దైవాన్ని చెప్పడానికి ఉపయోగించ బడింది. "నగరాజ"అనే పదం ప్రత్యేకంగా శివుడికి కాదు, గమనించాలి.








## స్వచ్ఛభారత్ స్వచ్ఛస్మశానం

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 .పల్లె వెలుగు** ):ఫిబ్రవరి రెండవ తేదీ ఆదివారం నంద్యాల హిందూ స్మశాన వాటిక ఆంజనేయ స్వామి దేవాలయం వెనకాల ప్రధానమంత్రి మోడీ ప్రారంభించిన స్వఛభారత్ కార్యక్రమాన్ని సూర్తిగా తీసుకొని స్వర్గధామం సేవకులు హిందూ స్మశాన వాటికి ని శుభ్రం చేయడం జరిగింది. అక్కడ పేరుకుపోయినటువంటి కంప, చెత్త తీసివేసి కాలువలను శుభ్రం చేసి పనిచేసే స్థితికి తీసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మరియు సానిటరీ సూపర్వైజర్ మురళీధర్ శివప్రసాద్ రెడ్డి సహకారంతో కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్గధామం అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు, గెలివి రామక ృష?, పాదర్తి శేషుబాబు, కసెట్టి క ృష?మూర్తి , అడ్వకేట్ రావినూతల దుర్గాప్రసాద్, ఆత్మకూరు సుదర్శనం, బాబురావు, గెలివి సహదేవుడు, డాక్టర్ శ్రీకాంత్, పాలూరు సుబ్బారావు, సముద్రాల పాండురంగయ్య,గాంధీ, ప్రకాష్ తదితరులు ఇంకా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్గధామం పర్యవేక్షకులుగా కార్యదర్శి రావినూతల దుర్గాప్రసాద్ కి ఈ స్వర్గధాన్యాన్ని బాధ్యతలను ఇవ్వడం కూడా జరిగింది. అలాగే స్వర్గధామం సేవకులుగా పనిచేస్తున్న వారికి నంద్యాల అన్ని ఆసుపత్రుల్లో, క్లినిక్కులలో ఉచిత ఓపి చికిత్సను చేసే విధంగా వాళ్ళకి గుర్తింపు కార్డులను కూడా ఇవ్వడం జరిగిందిలి.

# నేడు వసంత పంచమి.

**(మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి)** మాఘమాసం వచ్చిన ఐదవరోజు మనం జరుపుకొనే మరో శుభదినం ఈవసంత బ్రహ్మావైవర్త పంచమి. దీనిని శ్రీపంచమి అని, వసంతపంచమి అని, సరస్వతి పంచమి అని కూడా అంటారు. పంచమిరోజే చదువుల తల్లి సరస్వతీదేవి పుట్టినట్లు బ్రహ్మ వైవర్త పురాణం చెబుతోంది. ప్రక ృతిలోని చెట్ల ఆకులని పసుపుగా మారే అమ్మరాకకోసం నేలంతా పసుపుతో అలికాయా అన్నట్లుగా వసంత ఎళీళీతువులోకి మనం అడుగు పెడతాం. పంపమిరోజు విద్యాభ్యాసం మొదలు పెడితే ఉన్నత విద్యావంతులు అవుతారని నమ్మకం కూడా చాలా మందికి ఉంది. అందుకే తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయిస్తారు చాలా మంది తల్లిదండ్రులు. మన బాసర ఆలయంలో ఈ ఉత్సవాన్ని మూడురోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. అక్కడి నుంచి వచ్చి ఎంతోమంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు తల్లిదండ్రులు. బాసర ఆలయంలో ఈ ఉత్సవాన్ని మూడురోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు.అక్కడికి వచ్చిన పిల్లలకు

## ఆంగ్లేయుల పాలనలో భారతావని విలవిల లాడింది



**ఫిబ్రవరి02(మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి )**మన దేశాన్ని బ్రిటిష్ వారు పాలించి అంతా నాశనం చేశారు. మన దేశంలో ఉన్న విలువైన వస్తువులు, సహజ వనరులను అక్రమంగా తమ దేశానికి తరలించారు. ఇంతే కాదు, వారు మన దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. ఈక్రమంలోనే కొన్ని ప్రాంతాల్లో మొగల్ చక్రవర్తులు, నిజాం, ముస్లిం రాజుల పాలన నడిచింది. దీంతో మన దేశంలో అనేక ప్రాంతాల పేర్లను వారు మార్చేశారు. ఇక కాలక్రమేణా పలు ప్రాంతాల పేర్లు కూడా మారాయి. అయితే ఒకప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆయా ప్రాంతాలకు ఉన్న పాత పేర్లు, అవి ఎలా వచ్చాయి, తరువాత ఎలా మారాయి అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.1 బెజవాడ.. దీన్నే విజయవాడ అంటారని అందరికీ తెలుసు. అయితే బెజవాడ అనే పేరు ఈ ప్రాంతానికి ఎలా వచ్చిందో తెలుసా..? పూర్వం ఒకప్పుడు క ృష?వేణి (క ృషా? నది) బంగాళాఖాతంలో కలవడం కోసం ఈ ప్రాంతం గుండా ప్రయాణించాల్సి వచ్చింది. ఆ క్రమంలో ఆనదికి పర్వతాలు అడ్డంగా వచ్చాయి. దీంతో ఆమె అర్జునున్ని వేడుకోగా అప్పుడు అర్జునుడు ఆ పర్వతాలకు రంధ్రం (బెజ్జం) చేశాడు. దీంతో ఈ ప్రాంతానికి బెజ్జంవాడ అనే పేరు వచ్చింది. తరువాత అది బెజవాడగా మారి విజయవాడ అయింది 2:భావపురి.. ఈ ప్రాంతంలో భావ నారాయణ స్వామి ఆలయం ఉంది. అందుకే ఆలయం పేరు మీదుగా ఈ ప్రాంతానికి భావపురి అనే పేరు వచ్చింది. ప్రస్తుతం దీన్ని బాపట్ల అని పిలుస్తున్నారు. 3.వాల్తేరు: ఇప్పుడు దీన్ని విశాఖపట్నం అని పిలుస్తున్నారు. 4.గడప పూర్వం ఒకప్పుడు తిరుమల వెళ్లేందుకు ఎవరైనా ఆ ప్రాంతం ద్వారానే వెళ్లేవారట. దీంతో ఈప్రాంతం తిరుమలకు ద్వారంగా ఉండేదట. అందుకే దీన్ని గడప అని పిలిచేవారట. అయితే ఇప్పుడు ఇది కడపగా మారింది. 5.గర్తపురి. ఈ ప్రాంతం ఘాటుగా ఉండే మిరపకాయలకు ఫేమస్. ఏంటీ..ఇంకా గుర్తుపట్టలేదా అదేనండీ గుంటూరును ఒకప్పుడు దీన్ని గర్తపురి అని వ్యవహరించేవారట.

# నాగర్పమ్మ గుడిలో హుండీ చోరి.



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** మండలంలోని ఆర్ నాగులవరం గ్రామంలో నాగర్పమ్మ గుడిలో హుండీ చోరీకి గురైంది. శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడిలోకి ప్రవేశించి నాగర్పమ్మ గ్రామ దేవతఎదుట ఏర్పాటుచేసిన హుండీని దొంగతనంగా తీసుకొని వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. గుడి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయక పోవడంతో దొంగతనం చేసిన వారిని గుర్తించేందుకు వీలు లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. దేవాలయాలలో హుండీల దొంగతనాలు జరుగుతుండటంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దొంగలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాలయాలలో దొంగతనాలను జరగకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# ఆర్టీసి ఉద్యోగులకు పెండింగు ఉన్న 2017 పి.ఆర్.సి అరియర్స్ వెంటనే చెల్లించాలి : జి వి నరసయ్య





### ఆర్టీసీ ఉద్యోగులు యస్.ఆర్.బి.యస్ మరియు యస్.బి.టి ట్రస్ట్ లలో పొదుపు చేసుకున్న డబ్బులు 14.5% వడ్డీతో ఇవ్వాలి

### ఏపిపిటిడి ఉద్యోగులకు పెండింగ్ ఉన్న 2017 పి.ఆర్.సి అరియర్స్, యస్.ఆర్.బి.యస్, యస్.బి.టి డబ్బులను వెంటనే చెల్లించాలి

**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 02** ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్ నందు ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు మౌలాలి, ఐ.వి.ఆర్.రెడ్డిల ఆద్వర్యంలో నిర్వహించిన డోన్ డిపో విస్త ృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జి.వి.నరసయ్య పాల్గొన్నారు. ఏపిపిటిడి ఉద్యోగులకు పదోన్నతులు విషయంలో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటి తరుపున ప్రభుత్వ పెద్దలను, రవాణా మంత్రిని కలసి విజ్ఞప్తులు చేశామని పదోన్నతులపై విలీనం తర్వాత ప్రభుత్వ నిభందనలలో వచ్చిన అడ్డంకుల వలన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ నుండి క్లాస్-4 ఉద్యోగి వరకు వివిద కేటగిరులకు సంబందించి పెండింగులో వుంచిన సుమారు 3000 మంది పదోన్నతులు విషయంలో ఆర్టీసి ఉద్యోగులు రిక్రూట్ మెంటు నిభందనల ప్రకారం పదోన్నతులు ఇవ్వాలన్న అన్ని సంఘాల డిమాండ్ మేరకు ఆర్టీసి యం.డి ద్వారక తిరుమలరావు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై ప్రభుత్వం నుండి ఇప్పటికీ అనుమతులు రాకపోవడం వలన అన్ని చోట్ల ఇన్చార్జిలతో, అవుటాప్ డిజిగ్నేషన్లతో ఉద్యోగులను వినియోగించుకొని పనులు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతులకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య విజ్ఞప్తి చేశారు. అలాగే రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ముందున్న రిటైర్డ్ ఎంప్లాయి మెడికల్ స్కీం ఆర్.ఇ.యం.యస్ విలీనం అనంతరం నిలిపేసిన నైట్ అవుట్ అలవెన్సులు పునరుద్దరణకు రవాణాశాఖ మంత్రిని, టి.ఆర్ %డ% బి ప్రిన్సిపల్ సెక్రటరీని, ఆర్టీసి యం.డి.ని రాష్ట్ర కమిటిగా కలసి క ృషి చేయడం వలన అమలు చేయుటకు ఆదేశాలు వచ్చాయని అందుకు వారందరికీ క ృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.2020లో ఆర్టీసి ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారినందున విలీనానికి ముందు దశాబ్దాలుగా వున్న రెఫరల్ ఆసుపత్రుల వైద్య సౌకర్యాలను తొలగించి ఇ.హెచ్.యస్ ద్వారా వైద్య సౌకర్యాలు అందిసున్నారు. కానీ ఆర్టీసీలోని ఉద్యోగులు రాత్రి పగలు పనిచేస్తునందున అనారోగ్యాల, ఆన్ డ్యూటీలలో ప్రమాదాల బారిన పడే పరిస్థితులు అధిక శాతం వున్నది. అరకొర వైద్య సౌకర్యాలతో ప్రతి సంవత్సరం సుమారు 300 మంది వరకు చనిపోతున్నందున ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతులు ఇచ్చి పాత పద్దతులలో వైద్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకొని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దిలేటి, మజీద్ లు మాట్లాడుచూ ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కొరకు గతములో 2019 లో తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ఇచ్చిన ఉద్యోగ భద్రత కొరకు ఇచ్చిన సర్కులర్ నెంబర్:పీ.డీ-01/2019 ని అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. అలాగే ఆర్టీసిలో వివిధ కేటగిరులలో ఖాళీలు ఉన్న సుమారు 10 వేలు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న జోనల్ కార్యదర్శి యన్.రాజశేఖర్ మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న ఏడి/పిడి/యస్.పి.డి/యం.ఇ.డి విభాగాలలో పనిచేస్తున్న క్లరికల్ సిబ్బంది ఒక్కొక్కరికి ఒక కంప్యూటర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయుటకు వారి సమస్యలను పరిష్కరించుటకు క్లరికల్ సిబ్బంది పై పెరుగుతున్న పనిభారాలు తగ్గించుటకు క ృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న కర్నూలు నంద్యాల జిల్లాల కార్యదర్శులు వెంకటేశ్వరరెడ్డి, ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తముగా అన్ని క్యాటగిరిలలో దాదాపు పదివేలు ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని ఖాళీలను భర్తీ చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరికి ప్రస్తుతం ఇస్తున్న 180 రోజులు చైల్డ్ కేర్ లీవులను కేంద్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు ఇస్తున్న పద్దతుల్లో 730 రోజులు మంజూరు చేసి మహిళా ఉద్యోగులందరికీ ముఖ్యమంత్రి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా డోన్ డిపోలో కె.సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్ ఏం యూ ఏ నుండి ఎంప్లాయిస్ యూనియన్ లో చేరిన 20 మంది సభ్యులను జి.వి.నరసయ్యతో పాటు జోనల్, జిల్లా కమిటీ నాయకులు కండువాలు వేసి యూనియన్ లోకి సాధరంగా ఆహ్వానించి అభినందించడం జరిగింది.ఈ సమావేశంలో కర్నూలు నంద్యాల జిల్లా జోనల్ నాయకులు దేవసహాయం, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి పి సుంకయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి యన్.రంగనాయుడు తో పాటు జిల్లా నాయకులు మరియు జె.వెంకటేశ్వర్లు, డిపో, గ్యారేజ్ కమిటీ సభ్యులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో ఇ.యు శ్రేణులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తే ప్రతిఘటిస్తాం

### బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి

### ఏఈ నాగరాజ్ గౌడ్



**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 02** స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీ సంక్షేమ సంఘం అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ ఈ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని రకాల పరీక్షలు చేసి సదరం సర్టిఫికెట్లను ముగ్గురు డాక్టర్లు పరిశీలించిన తర్వాత హాస్పిటల్స్ సూపర్డెంట్ వారి పర్యవేక్షణలో మరొక్కసారి పరిశీలించి దివ్యాంగులకు సర్టిఫికెట్లు మెడికల్ బోర్డు ద్వారా అందజేస్తారు. దివ్యాంగులు నిజమైన వారా కాదా అనే విషయమును సంబంధించిన డాక్టర్లు మరియు సూపర్డెంట్ తర్వాత మెడికల్ సర్టిఫికెట్లను అందజేస్తారు. అలా అందజేసిన సర్టిఫికెట్లను జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ వారు సామాజిక పింఛన్లను మంజూరు చేస్తారు. నకిలీ సర్టిఫికెట్లను ఇచ్చిన డాక్టర్లను సస్పెండ్ చేయాలి. వారిచ్చిన సర్టిఫికెట్ల ద్వారా పింఛన్లు పొందిన దివ్యాంగులకు పెన్షన్ రద్దు చేయడము దుర్మార్గకరమైన విషయము అలా జరుగుతే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజా వైద్యాల కింద హైకోర్టు నందు డాక్టర్లపై దావా వేస్తామని అయన చెప్పారు.

# నూతన క్రీడా మైదానాన్ని ప్రారంభించిన : ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

**పల్లె వెలుగు ఫిబ్రవరి 02** డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు క్రీడాకారుల కోసం డోన్ డిఎస్పి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన నూతన క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ క్రీడలతోటి మానసిక ఉల్లాసం, శారీరక ద ృఢత్వం కలుగుతుంది, చదువుతోపాటు పిల్లలందరూ క్రీడలపై కూడా ద ృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, లక్కసారం లక్ష్మీరెడ్డి, ఓబులాపురం శేషి రెడ్డి, ఓం ప్రకాష్, కేశన్న గౌడ్, ఎరుకలచెరువు శివ, పవన్ రెడ్డి మరియు టిడిపి నాయకులు, సీఐ ఇంతియాజ్ బాషా, రాకేష్, ఎస్సైలు శరత్ కుమార్ రెడ్డి, నరేంద్రనాథ్ మరియు వారి సిబ్బంది, పట్టణంలోని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పరమపూజ్యశ్రీ సుజయీంద్రతీర్థుల ఆరాధన రథోత్సవం



**మంత్రాలయం ఫిబ్రవరి2 పల్లె వెలుగు (ప్రతినిధి)** మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో పరమపూజ్య శ్రీ సుజయీంద్ర తీర్థుల ఆరాధన మహెూత్సవం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థుల నేత ృత్వంలో పరమపూజ్యశ్రీ సుజయీంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఆరాధనలో భాగంగా పరమపూజ్య శ్రీసుజయీంద్ర తీర్థుల మహెూ త్సవంలో ఆదివారం వైభవంగా జరిగింది. ఈకార్రక్రమంలో శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులుఅధికారులు, శ్రీమఠం సిబ్బంధి, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ సెంటర్ ను ప్రారంభించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి






హైదరాబాద్ పల్లె వెలుగు బ్యూరో ఫిబ్రవరి 02:

హైదరాబాద్: తార్నాకలోని విజయపురి కాలనీ వెలేఫేర్ లో ఫిజియోథెరపీ సెంటర్ ను ప్రారంభించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , విజయపురి కాలనీలోని మీ సేవా బిల్డింగ్ కమ్యూనిటీ హాల్-1లో ఉచిత ఆర్థోపెడిక్ కన్సల్టేషన్‌ల ప్రారంభోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించింది. కాలనీ వాసులు డిప్యూటీ మేయర్ గారు ద ృష్టికి రోడ్లు, వీధిలైట్లు, మొత్తం మౌలిక సదుపాయాలు వంటి కీలక అంశాలు ద ృష్టికి తీసుకువచ్చారు , ప్రస్తుతం ఉన్న మీ సేవా ప్రాంగణంలో బస్తీ దవాఖాన, సీనియర్ సిటిజన్ సెంటర్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదిస్తానని ఆమె సంఘానికి హామీ ఇచ్చారు. అలాగే ఉచిత కన్సల్టేషన్ చొరవకు %వీదీదీూ, ఱ%. ఆర్థో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ %ూ%. క ృష? మోహన్ రావు కి ధన్యవదములు అని తెలిపారు.

ఈ చొరవ నెలలో ప్రతి మొదటి ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత ఆర్థోపెడిక్ సంప్రదింపులను వాగ్దానం చేస్తుంది. ఈ కార్యక్రమానికి స్థానిక సమాజం బాగా హాజరై, ప్రశంసలు అందుకోవాలని డిప్యూటీ మేయర్ గారు స్పష్టం చేశారు, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు కోరారు. హాజరైన ఫిజియోథెరపీ సెంటర్ కమిటీ సభ్యులు అధ్యక్షుడు వి.నాగేశ్వర్ రావు, వైస్ ప్రెసిడెంట కావూరి నరసింహారావు, కార్యదర్శి ఎన్.కె. జై సుందర్, కార్యనిర్వాహక సభ్యులు వామన్ రావు, డాక్టర్ ఇందిర, మరియు అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.




# యేళ్ళ వయస్సున్న సియారాం బాబా



మంత్రాలయం ఫిబ్రవరి02 (మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి) భారతావనిలో 188 ఏళ్ళ వ ృద్ధుడు సియారాం బాబా ఉన్నాడంటే అది ఎవ్వరూ నమ్మలేని అరుదైన సంఘటన ఇది. వివరాలలోకి వెళ్ళితే.. పొడవాటి జుట్టు, నెరిసిన గడ్డంతో క ృశించి పోయి కనిపించిన సియారాం బాబా. సరైన దుస్తులులేక, అర్ధనగ్నంగా ఉన్న బాబాను అక్కడి ప్రజలు కొందరు ఆయనను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మనిషి రూపురేఖలతోపాటు ఆయన వయస్సు కూడా చర్చనీయాశం అయ్యింది కరా?టక రాష్ట్ర రాజధాని బెంగుళూరుకు సమీపంలో ఓ గుహలో ఉన్న ఈసాధువును కొందరు రక్షించారు. ఒంటిమీద బట్టలు లేకుండా పొడవైన తెల్లగడ్డంతో ఒంటిమీద కండలేకుండా మరీ బక్కచిక్కిపోయి ఉన్నాడు. ఆ సాధువుకు సంబంధించిన ఓ వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. 24 సెకన్ల నిడివి ఉన్న ఆ వీడియోలో ఇద్దరు వ్యక్తులు ఆసాధువును గుహలోనుంచి బయటకు తీసుకురావటం జరిగింది. ఆ బక్కచిక్కిన సాధువుకు 188 సంవత్సరాల వయస్సు ఉంటుందని అభిప్రారపడ్డారట. అయితే నెటిజన్లు మాత్రం ఆయన వయస్సు 188 సంవత్సరాలు అంటే నమ్మటం లేదట. ఈనేపథ్యంలో ఆయన వయస్సు నిర్ధారించేందుకు ఎంతోమంది రంగంలోకి దిగటం జరిగిందని తెలుస్తోంది. అందిన వివరాల మేరకు సియారాం బాబాకు 110 ఏళ్ళు ఉంటాయని . 2024

# రేపు ఫిబ్రవరి 3 నుండి మార్చి 8 లోపు ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ రద్దు


### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 2 పల్లె వెలుగు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో లిఫిబ్రవరి 3 నుండి మార్చి 8 వ తేదీ లోపు ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కార్యాల యాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిజిఆర్ఎస్) జిల్లా అంతట తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. తదుపరి పిజిఆర్ఎస్ నిర్వహించే తేదీని ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని జిల్లా ప్రజలు ద ృష్టిలో ఉంచుకొని సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# "అవర్ ఆర్టిస్ట్స్ "బుక్ లో కోటేష్ చిత్రాలు.

### అంతర్జాతీయ స్థాయిలో "చిత్ర కళామిత్ర "అవార్డు -ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు ):తూర్పుగోదావరి జిల్లా అమలాపురం లోని కోనసీమ చిత్రకళ పరిషత్ వారు 35 వ చిత్రకళ బ్రహ్మోత్సవ వేడుకలు జనవరి 19న అమలాపురం లోని శ్రీ సత్య సాయి కల్యాణ మండపం లో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ చిత్ర కళా ప్రదర్శన మరియు "అవర్ ఆర్టిస్ట్స్ "అనే బుక్ ను ఆవిష్కరణ చేసారు. ప్రసిద్ధ చిత్రకారులు పరిషత్ వ్యవస్థాపకులు కొరసాల సీతా రామస్వామి ప్రతిభ గల చిత్రకారులకు మంచి గుర్తింపు తేవాలని దాదాపు మూడు సవత్సరాల నుండి అన్వేషణ చేసి భారత దేశం లోని ఎంతో నైపుణ్యం గల 215 మంది కళాకారులను వారి గురించి, వారు వేసిన చిత్రాలను బుక్ లో ప్రచురించి ప్రపంచానికి తెలియ జేయాలని ఉదేశ్యం తో ఎంతో శ్రమ పడి, ఇష్టపడి ఈ కార్యక్రమం అదుతేంగా చేసారు. నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ కు "అవర్ ఆర్టిస్ట్స్ "బుక్ లో రెండు పేజీలు కేటాయించి ఆయన గురించి, ఆయన వేసిన ఆరు చిత్రాలను ప్రచురించారు. అంతే కాకుండా చిత్రకళ లో చేస్తున్న సేవలకు "చిత్ర కళా మిత్ర "అవార్డును ప్రదానం చేసారు. ఆర్ట్ బుక్, అవార్డు సర్టిఫికెట్ ను కొరియర్ ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ అరుదైన పుస్తకం లో అరుదైన స్థానం. అరుదైన అవార్డు ను ఇచ్చి నందులకు చాలా సంతోషం గా వుంది అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం చేసి నాకు కూడా సముచిత స్థానం ఇచ్చి నందులకు కోనసీమ చిత్రకళ పరిషత్ అధ్యక్షులు కొరసాల సీతా రామస్వామికి హ ృదయ పూర్వక క ృతజ్ఞతలు తెలుపు చున్నానని తెలిపారు. ఈ ఆర్ట్ పుస్తకం లో ప్రసిద్ధ చిత్రకారులు బాపు చిత్రాలు, వడ్డాది పాపయ్య చిత్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కరా?టక, మహారాష్ట్ర ఇలా అన్ని రాష్ట్రల నుండి ప్రసిద్ధి గాంచిన కళాకారులను ఎన్నుకొని వారి గురించి, వారు చేసిన కళా ఖండా లను ఈ బుక్ ద్వారా తెలియ పరిచారు. ఈ విలువైన పుస్తకం ప్రతి ఒక్క కళాకారుని దగ్గర ఉండాలి ఎన్నో విషయాలు తెలుసు కోవచ్చు. కోటేష్ వేసిన ఆరు కాన్వాస్ పెయింటిగ్స్ లో రెండు గణేశుని చిత్రాలు, రాధ క ృష?, బుద్ధుని సందేశం, అనుబంధం, పూసలమ్మే అమ్మాయి చిత్రాలకు స్థానం ఇచ్చారు.












# డీసీపల్లి -ఖాన్ సాహెబ్ పేట రోడ్డుపై తప్పిన ప్రమాదం.



మర్రిపాడు ఫిబ్రవరి 02 పల్లె వెలుగు మర్రిపాడు మండలపరిధిలోని డీసీపల్లి ఖాన్ సాహెబ్ పేట గ్రామంలో పొగాకు కూలీల ను బేరన్ వద్దకు విడిచిపెట్టి ఖాళీ ట్రాక్టర్ తో వెళు ్తండగా పొగాకు రైతు వెన్నపూస చెన్నారెడ్డి నడుపుతున్న ట్రాక్టర్ పక్కనే ఉన్న గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న ఖాన్సాయపేట డిసిపల్లి గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# కార్మిక కర్షక మరియు సామాన్య ప్రజల వ్యతిరేక బడ్జెట్

### -సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ విమర్శ



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 .పల్లె వెలుగు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల కార్మిక కర్షక మరియు సామాన్య ప్రజలకు వరిగేదేమీ లేదని విమర్శించారు.ఇది కేవలం బడా కార్పొరేటు సంపన్న వర్గాలకు ఉపయోగపడే బడ్జెట్ లాగా ఉందన్నారు .ఈ బడ్జెట్లో ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం మరియు నూతన ప్రాజెక్టులు ఏమీ లేకపోవడం బాధాకర మనీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల జిల్లా కార్య వర్గ సభ్యులు ఎం శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు .ఈ బడ్జెట్లో మధ్యతరగతి వారికి ఆదాయ పన్ను మినహాయింపు ముసుగులో సంపన్న వర్గాలకు బడా కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలమైన బడ్జెట్ అని విమర్శించారు.పెరుగుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మార్గాలు చూపించలేదని అలాగే రైతుల ఆక్రందనలను ఆత్మహత్యలను నివారించడానికి ఎలాంటి పరిష్కార మార్గాలు చూపలేదని మరియు నిత్యం పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించడానికి మరియు ద్రవయోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి నివారణ చర్యలు లేకపోవడం విచారకరమన్నారు .ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను విశాఖ రైల్వే జోన్ కానీ మరియు కడప స్టీల్ ప్లాంట్ కు అలాగే జాతీయ విద్యా సంస్థలైన గిరిజన యూనివర్సిటీ సెంట్రల్ యూనివర్సిటీ మరియు ఐఏఎం మరియు ఎయిమ్స్ ఇలాంటి జాతీయ విద్యా సంస్థలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అలాగే అమరావతి రాజధాని నిర్మాణం కొరకు ప్రత్యేకమైన నిధులు బడ్జెట్లో కేటాయించకపోవడం పట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నిరాశకు లోనయ్యారని ఒకవైపు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై రాజకీయ మనుగడ కొనసాగిస్తున్నప్పటికీ రాష్ట్రానికి ఎలాంటి నూతన ప్రాజెక్టులు కేటాయించకపోగా గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి బడ్జెట్లో ఎలాంటి కేటాయింపు లేకపోవడం ఇది కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యంగా భావించవచ్చని ఆయన విమర్శించారు. మరొకవైపు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీహార్ లోని నితీష్ కుమార్ ప్రభుత్వానికి వరాల జల్లులు కురిపిస్తే మన ఏపీకి మొండి చూయి చూపడం కూటమి నాయకుల వైఫల్యంగా పేర్కొన్నారు.ఆదివారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయము నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఎం శంకర్ మరియు పిడిఎస్యు నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు .

# కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ని విస్మరించింది :సిపిఎం





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు ):పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లోఏపికి మళ్లీ మొండి చేయి చూపించిందని సిపిఎం సీనియర్ నాయకులు తోట. మద్దులు, కార్యదర్శి వర్గ సభ్యులు పి. వెంకటలింగం లు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు జరిగిన తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ సెంటర్ లో కేంద్ర బడ్జెట్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేకహోదా, వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపు లేదు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ స్పందించాలి. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలి.అయితే మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్ లో రూ.3,295 కోట్లు కేటాయించింది. అంటే గతేడాది కంటే బడ్జెట్ లో రూ.5,327 కోట్లను తగ్గించింది.ఆరాటేంగా ప్రకటించిన రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేదు. స్టీల్ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమే. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనా లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ను ఈ బడ్జెట్ గాలికొదిలేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించింది. అయితే పునరావసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించలేదు. 55 వేల కోట్లు తాజా అంచనాలకు 33 వేల కోట్లు తగ్గింది. నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్దపడడం దుర్మార్గం. ఏపికి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు 50మంది పాల్గొన్నారు



# విద్యతోనే బీసీల అభ్యున్నతి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



మంగళగిరి : చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 2 పల్లె వెలుగు విద్యతోనే బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతి సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ను మంగళగిరిలోని ఓ కన్వెన్షన్ సెంటర్లో మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ, బీసీ సంక్షేమ శాఖను అప్పగించి, సీఎం చంద్రబాబునాయుడు తనపై గురుతర బాధ్యతలు పెట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు విద్యలోనూ బీసీ బిడ్డలు రాణించాలని, ఆనాడే పాలించే స్థాయికి చేరుకోగలమన్నారు. వెనుకబడిన తరగతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో తమ ప్రభుత్వం చేపట్టిన పథకాలను చెప్పలేపోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, టీడీపీ నాయకులు కేసన శంకరరావు, బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల లో వసంత పంచమి వేడుకలు






నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణం సంజీవనగర్ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల నందు హంస వాహిని, విద్యాప్రదాయినీ, జ్ఞాన స్వరూపిణి అయిన సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన 'వసంత పంచమి' వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమమునకు శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ మరియు శాంతిని కేతన్ విద్యాసం స్థల చైర్మన్ సుధాకర్ , డాక్టర్ రామక ృషా? రెడ్డి మరియు క్రీడాభారతి స్టేట్ ప్రేసిడెంట్ జనార్దనరెడ్డి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా విద్యనభ్యసించుటకు పాఠశాలకు విచ్చేసిన చిన్నారులకు పలక,బలపం పట్టి అక్షరాభ్యాసం చేయించారు. అలాగే వసంత పంచమి వేడుక గురించి మరియు విశిష్టతను గురించి చక్కగా వివరించారు. ఈ వసంత పంచమి నాడు బాసర, కొలనుభారతి వంటి క్షేత్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ వసంత పంచమి నాడు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినట్లయితే వారు వాక్శుద్ధి, సత్ప్రవర్తన కలిగి గొప్పవా రవుతారని తెలియజేశారు.ఈ సందరరేగా చిన్నారులకు పలకలను, బ్యాగులను బహుక రించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బ ృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వసంత పంచమి వేడుకలను విజయవంతం చేశారు.

# బాల అకాడమీ పాఠశాల విద్యార్థుల పతకాల పంట



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 .పల్లె వెలుగు నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంను పురస్కరించుకొని ఆదివారం ఎస్పిజి హై స్కూల్ లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మా బాల అకాడమీ పాఠశాల విద్యార్థినులు అయిన ఎస్.బుష్రాఅంజుమ్ ఎస్. ఆఫ్షా అంజుమ్ మొదటి స్థానంలో ప్రతిభను కనపరచగా చిత్రలేఖనం పోటీలలో కూడా మా పాఠశాల విద్యార్థినిలు ఎస్.ఉమేరా తబస్సుమ్ మొదటి స్థానంలో ప్రతిభను కనబరచగా ప్రోత్సాహకపు బహుమతిని జె.సాయి అక్షయలు సాధించడం జరిగినది. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల సమక్షంలో ప్రశంసా పత్రము మెమొంటోలను అందజేయడం జరిగినది.

# శ్యామల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు





సిరివెళ్ల . ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు నంద్యాల శ్యామల మల్టీస్పెషలిటీ హాస్పిటల్ అద్వర్యంలో ఆదివారం సిరివేళ్ళ మండలం, మహదేవపురం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో డాక్టర్ సంజీవ జనరల్ సర్జన్,డాక్టర్ శ్యామల గైనకాలజీ,డాక్టర్ మబుసుభన్ ఆర్థోపెడిక్స్ విభాగాల డాక్టర్స్ పాల్గొన్నారు. ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది. గాజులపల్లి, మహాదేవపురం కోటకొండ చుట్టుపక్కల గ్రామాలనుండి దాదాపు 1000 మంది ఈ శిబిరంలో వైద్య సేవలను వినియోగించుకోవడం జరిగినది.గరిణీ మహిళలల పై ప్రత్యేక శ్రద్ధ ఈ శిబిరంలో భాగంగా గరిణీ మహిళలకు ప్రత్యేక శ్రద్ధ చూపబడింది.ఈ వైద్య శిబిరం లో భాగం గా సుమారుగా 500 పేషెంట్స్ లకు ఉచితంగా షుగర్, హెచ్బీ రక్త పరీక్షలు చేయబడ్డాయి. గరిణీ మహిళల ఆరోగ్యాన్ప్రోత్సహించడం, ప్రెగ్నెన్సీ సమయంలో రక్తహీనత వల్ల వచ్చే సమస్యలు ముందుగానే తెలియజేసి అలాగే ప్రెగ్నెంట్ పేషెంట్స్ లకు సదస్సు నిర్వహించారు.ఈ క్యాంపు ద్వారా వచ్చిన పేషెంట్స్ కి డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తామని శ్యామల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నరహరి , మరియు గుడపోగుల నరసింహా మోష, రామక ృష?, నరహరి, ఆదాం, హరీషచంద్ర , నర్సమ్మ మొదలుగు వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన డాక్టర్స్ కి శ్యామల మల్టీస్పెషలిటీ హాస్పిటల్, యాజమాన్యం కి మరియు వారి స్టాఫ్ కి ప్రత్యేకంగా గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.




# కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 ..పల్లె వెలుగు ఈ నెల 03వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 03వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# డ్రోన్ వలన పోలీసులకు మరింత అదనపు సాంకేతిక పరిజ్ఞానం

## అదనపు ఎస్పీ పరిపాలన ఏ వెంకటరావు

తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 2 పల్లె వెలుగు జిల్లా ఎస్పీ శ్రీ.వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు విజయవంతంగా కొనసాగుతున్న డ్రోన్ శిక్షణ డ్రోన్ వలన పోలీసు కు మరింత అదనపు సాంకేత పరిజ్ఞానం అందుబాటు వస్తుందని

నేర నిరోధరణలో ముఖ్యపాత్ర డ్రోన్ పోషిస్తున్నాయనిడ్రోన్ వల్ల నేర స్థలానికి వీలైనంత తొందరగా సిబ్బందిని పంపించేందుకు అవకాశం ఎం.ఆర్.పోలీస్ గ్రౌండ్ మైదానంలో పోలీస్ సిబ్బందికి డ్రోన్ శిక్షణలో మెలకువలు నేర్పుతూ శిక్షణ ఇస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి ఐన అనంతరం రెండో బ్యాచ్ కి శిక్షిస్తున్న సిబ్బంది డ్రోన్ పని చేసే విధానాన్ని సిబ్బందికి శిక్షకుడు వివరించారు

ఇప్పటికి నాలుగు రోజులుగా డ్రోన్స్ శిక్షణ విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన జె . వెంకట్రావు వినోద్ కుమార్ సీఐ సైబర్ క్రైమ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు

**-క్యాన్సర్ నివారణ అవగాహన ర్యాలీ**
**-ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్ లో ఉచిత , రాయితీ క్యాన్సర్ పరీక్షలు**
**-క్యాన్సర్ అవగాహన కరపత్రాల విడుదల**
**-క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహణ**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు :ఈనెల 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ఐఎంఏ నంద్యాల, ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి, నంద్యాల మహిళా వైద్య విభాగం సంయుక్త నిర్వహణలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఉదయానంద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భార్గవరెడ్డి, ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగ అధ్యక్షురాలు డాక్టర్ కల్పన వివరాలు తెలియజేశారు. 4వ తేదీ మంగళవారం ఉదయం ఉదయానంద ఆసుపత్రి నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు క్యాన్సర్ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభిస్తారని తెలిపారు. ర్యాలీ అనంతరం క్యాన్సర్ పై ప్రజా అవగాహన కరపత్రాల విడుదల, టౌన్ హాల్ ప్రాంగణంలో ఉదయం 10:00 నుండి ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్సు లో గరాశయం ముఖ ద్వార క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించే ఉచిత పాప్ స్మియర్ పరీక్షలు, రాయితీతో 15 వందల రూపాయల ఖరీదు అయ్యే హెచ్ పి వి వైరస్ పరీక్ష వెయ్యి రూపాయలకు,రొమ్ము క్యాన్సర్ గుర్తిం చడానికి చేసే మామో గ్రామ్ మూడు వేల రూపాయల బదులు 500 రూపాయలకు, అవసరమైన వారికి గరాశేయ ముఖ ద్వార క్యాన్సర్ గుర్తించడానికి 5000 రూపాయల విలువ చేసే కోల్పోస్కోప్ పూర్తి ఉచితంగా, 18 సంవత్సరాలు దాటిన బాలికలకు గరాశేయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ రాయితీ ధరలో అందుబాటులో ఉంటాయి. ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ చికిత్స నిపుణులు డాక్టర్ సుష్మిత, క్యాన్సర్ రేడియేషన్ చికిత్స నిపుణులు డాక్టర్ సురేఖ ఈ శిబిరంలో పాల్గొంటారు. మహిళలు ఈ పరీక్షలు చేయించు కోవడం ద్వారా ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించడానికి, సరైన చికిత్స అందించడం ద్వారా పూర్తిగా ఆ వ్యాధి బారిన పడకుండా ఉండడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తాయి అన్నారు. క్యాన్సర్ లక్షణాలు వచ్చినప్పుడే పరీక్షలు చేయించు కోవడం సరికాదని, ఆ లక్షణాలు వచ్చిన తర్వాత క్యాన్సర్ త్వరిత గతిన ముదిరే అవకాశం ఉంటుందని, అందుకే ఈ పరీక్షలు ముందస్తుగా చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. అదే రోజు సాయంత్రం రామక ృష? పిజి కళాశాలలో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, స్వఛ్ఛంద సంస్థలు పాల్గొనాలని, ప్రజలు ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు




## మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ.



కర్నూలు పల్లె వెలుగు .కర్నూలు జిల్లా ఎస్పీ గా విక్రాంత్ పాటిల్ ఐపియస్ బాధ్యతలు స్వీకరించిన సంధర్బంగా ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి శ్రీ టీజీ భరత్ ని సంకల్ బాగ్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణ కు తీసుకోవలసిన పలు అంశాల పై చర్చించారు.

## ఆర్మీ ఏఎస్ఐ స్వచ్ఛంద పదవీ విరమణ.



కర్నూలు పల్లె వెలుగు... దేశ రక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించి స్వఛ్ఛందంగా పదవి విరమణ చేసిన ఆర్మీ ఏఎస్ఐ కే సుంకన్న దేశ రక్షణ కోసం ఈ ఎక్స్ ఈ, సిఐఎస్ఎఫ్ లలో 35 సంవత్సరాలుగా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఇటు ఆర్మీ ఉన్నతాధికారులు నుంచి అటు బంధుమిత్రుల తో శభాష్ అనిపించు కొన్న కే సుంకన్న ఈరోజు కర్నూల్ నగర వీధులలో బ్యాండ్ మాలాలతో, డాన్స్ లతో ఆనందోత్సవం మధ్య ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆర్మీ ఏఎస్ఐ కే సుంకన్న మాట్లాడుతూ ముందస్తుగా పదవి నుంచి వైదొలగడం బాధగా ఉన్నప్పటికీ, మరోవైపు కుటుంబ సభ్యులకు దగ్గర అవుతున్నానన్న సంతోషం నాలో ఉందని కన్నీరు పెట్టుకుంటూ బావ ద్వేగానికి లోనయ్యారు. 35 సంవత్సరాలు దేశం కోసం నిర్విరామంగా పనిచేశానని మిగతా జీవితమంతా కుటుంబ సభ్యులతో గడపాలనుకున్నానని చెప్పారు.



## కేంద్ర బడ్జెట్ అంకెల గారడీ

**-రైతులకు, పేదలకు ప్రయోజనం లేని బడ్జెట్**
**-నంద్యాల కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు ):పెట్టుబడిదారులకు అందలం ఎక్కించే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని అంకెల గారిడి బడ్జెట్ అని నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆరోపించారు. పార్లమెంట్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ గా రైతు వ్యతిరేక బడ్జెట్ గా ఉందని, మద్దతు ధరలు రుణమాఫీ ప్రస్తావన లేదని, పంటల బీమాకు నిధులు కేటాయింపు లేకపోవడం రైతులను నిరాశ పరిచినదని తెలియజేశారు. ప్రజలను మోసగించేలా రూపొందించిన బడ్జెట్ అని పదేళ్లలో 54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసి ఇప్పుడు 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చామని కేంద్రం వంచిస్తుందని సగటున ఏడాదికి 80 వేల ఆదా చేసుకోవచ్చని కేంద్రం బుకాయిస్తుందని యువత మహిళలకు మొండి చేయి చూపించారని దళితులు, మైనార్టీలు, బీసీలకు విద్య, ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన చేయలేదని విమర్శించారు. అన్ని రంగాలకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించిన, ఎరువుల సబ్సిడీకి నిధులు కేటాయింపు లేకపోవడం ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమాకు నిధులు కేటాయింపు కోత పెట్టడం వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి విభజన చట్టంలో చెప్పిన విధంగా నిధులు కేటాయింపు లేకపోవడం ప్రధానంగా డ్రిప్ స్ప్రింకర్లు వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి తగ్గించలేదని పంట రుణాలు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వార ఇచ్చే పంట రుణాలు 3లక్షల నుండి 5లక్షలకు పెంచుతున్నాం అని చెప్పిన రైతులకు ప్రయోజనం ఉండదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతులను మభ్యపెట్టే మాటలు త ృణధాన్యాలను ప్రోత్సహిస్తాం ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం గోడౌన్స్ నిర్మించడానికి నిధులు కేటాయిస్తామని చెబుతునే ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధికి నిధులు కోతపెట్టడం అంటే రైతులకు ఏమాత్రం ఆదుకునే పరిస్థితిలో ఈ బడ్జెట్ లేదని విమర్శించారు. కావున ఏదైతే 500 రైతు సంఘాలు కోరుతున్న విధంగా సి2o 50 ఆధారంగా మద్దతు ధరల చట్టం రుణమాఫీ చట్టం చేయాలని పంటల పెట్టుబడి ఖర్చులు తగ్గించుట ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిఎం కిసాన్ పంటల బీమాను సవరణచేసి ఉచిత పంటలు భీమాఅమలు చేసి రైతులను ఆదుకోవడానికి శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సవరణ చేసి ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి కింద ఇస్తున్న 6000 రూపాయలను కనీసం ఎకరాకు పదివేల రూపాయలు 10 ఎకరాల వరకు ఇచ్చే విధంగా బడ్జెట్ సవరించి రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జ్ ట్ లో నిధులు కేటాయింపు లేకపోడవంపై రాష్ట ప్రభుత్వం కూడా నిధులు కేటాయింపు లేక పోవడం పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు.

## బాబా రాందేవ్ పై అరెస్ట్ వారెంట్..




## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్





**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

నంద్యాల క్రైమ్ . ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.





## వైసిపి నంద్యాల జిల్లా కమిటీలో బేతంచెర్లకు స్థానం.





బేతంచెర్ల ఫిబ్రవరి 2 పల్లె వెలుగు వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి మరియు నంద్యాల జిల్లా వైసీపీ జిల్లా కమిటి అధ్యక్షులు కాటసాని రామ్ భూపాల్ రెడ్డి సమక్షంలో,వైసీపీ నంద్యాల జిల్లా కమిటీలోకి, బేతంచెర్ల మండలం నుండి శ్రీ మద్దులేటీ నరసింహా స్వామి దేవాలయ పాలక మండలి మాజీ చైర్మన్ అగు బి. సీతారామ చంద్రుడుకు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాద్యతలు అప్పగించారు. అలాగే రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరక్టర్ పి.మురళీక ృష?కు జిల్లా అధికార ప్రతినిధిగా భాద్యతలు అప్పగించడం జరిగింది. ఈ సందర్బంగా రామ చంద్రుడు, మురళి క ృష?

మాట్లాడుతూ వైసీపీ నంద్యాల జిల్లా కమిటి లోకి మమ్మల్ని గుర్తించి,మాకు అప్పగించిన భాద్యతలను,వైసీపీ పెద్దల సలహాలు, సూచనలతో, పార్టీ అభివ ృద్ధికి క ృషి చేస్తామని,అంకిత భావంతో పని చేస్తామని రాష్ట్ర, జిల్లా వైసీపీ నాయకుల ఎదుట ప్రమాణం చేశారు.రాష్ట్ర, జిల్లా వైసీపీ నాయకులకు క ృతజ్ఞతలు తెలిపారు

## ఆళ్లగడ్డ పట్టణంలో ఈడిగ కులస్తులకు మద్యం షాప్ కేటాయింపు :ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణ మున్సిపాలిటీ లో ప్రభుత్వ ఆదేశాల వరకు ఈడిగ కులానికి చెందిన వారికి ఒక మద్యం షాపును కేటాయించినట్లు ఆళ్లగడ్డ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ విజయకుమార్ తెలిపారు ఆదివారం నాడు పట్టణంలోని తమ కార్యాలయంలో ఈడిగ కులానికి చెందిన వారితో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు అందులో మున్సిపాలిటీకి సంబంధించి మద్యం షాపు టెండర్ చేయు విధానము కుల సర్టిఫికేట్ తదితరు అంశాలపై అవగాహన కల్పించారు. మద్యం షాప్ కు 50 శాతం లైసెన్స్ ఫీజు మాత్రమే వసూలు చేపడుతుందని కనుక ఈ అవకాశాన్ని ఈడిగ కులస్తులు వినియోగించుకోవాలని జనవరి 27 నుండి ఈనెల ఫిబ్రవరి 5వ తేదీ వరకు టెండర్లు వేయవచ్చు అని సిఐ విజయ్ కుమార్ తెలిపారు ఎక్సైజ్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం






నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు. నంద్యాల బాల అకాడమీ ఆవరణం నందు ఎన్.కె.హెల్త్ కేర్ డాక్టర్.నశ్యం సుహేల్ ఖలీల్ మా పూర్వపు విద్యార్థి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నందు సుమారు 310 గా వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఎంతో ఓపిక మరియు సహ ృదయంతో సేవలు అందించుతూ పెదపతన పద్మావతి నగర్ నందు ఎన్.కె.హెల్త్ కేర్ నందు గల హాస్పిటల్ నందు కూడా ఉచిత కన్సల్టెన్సీ సౌకర్యంతో పాటు డయాగ్నో స్టిక్స్ చేయించుకోవాల్సిందిగా తెలుపుతూ ఉచిత మందులు కూడా అందజేయడం జరిగినది. ఈ ఉచిత వైద్య శిబిరంలో బాల అకాడమీ వ్యవస్థాపకులు ఎం.సి. కొండయ్య ప్రారంభించడం జరిగింది. మా పూర్వపు విద్యార్థి డాక్టర్. నశ్యం.సుహేల్ ఖలీల్ ఆధ్వర్యంలో మా బాల అకాడమీ నందు ఉచిత వైద్య శిబిరం ప్రారంభించి పేద ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు అలాగే రవీంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి ఇటువంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని కొనియాడటం జరిగింది ప్రిన్సిపల్ మాధవిలత మాట్లాడుతూ మా విద్యాసంస్థల పూర్వపు విద్యార్థి తను చదివిన స్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో సాపసోపేతమైన నిర?యం అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో సుహేల్ ఖలీల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.సి. కొండయ్య కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత హాస్పిటల్ సిబ్బంది బాల అకాడమీ విద్యాసంస్థల ఉపాధ్యాయ బ ృందం మరియు సుమారు 350 మంది పేషెంట్లు పాల్గొనడం జరిగి విజయవంతం చేయడం జరిగినది.



# రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ను విధిగా పాటించాలి..

## పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ ..

**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 2, పల్లె వెలుగు** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మోడల్ కోడ్ ను రాజకీయ పార్టీలు తూచ తప్పక పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి మరియు సహాయ రిటర్నింగ్ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు కోరారు. భీమవరం కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ నందు డిఆర్ఓ మరియు ఏఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్, మోడల్ కోడ్ గురించి వివరించారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఈ నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ కూడా జారీ అవుతుందన్నారు. ఫిబ్రవరి 3 నుంచి 10వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. 13న నామినేషన్ల ఉపసంహరణ, 27న ఎన్నికల పోలింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే నిర్వహిస్తారని అన్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి కాగా, ఏఆర్వోలుగా ఆయా జిల్లాల డీఆర్వోలు వ్యవహరిస్తారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 69,884 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లుగా ఉన్నారన్నారు. 93 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఏలూరు కలెక్టరేట్లో ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం



3.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు.

ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఐ.ఎన్.సి వంశి రెడ్డి, సిపిఎం ఎం.ఆంజనేయులు, బీఎస్పీ ఎం.రంగరాజు, టిడిపి ఎం.శ్యాంబాబు, జనసేన జయ శివ, ఇన్చార్జి ఎలక్షన్స్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు

## కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా,ఐపీఎస్



**విజయవాడ ( పల్లె వెలుగు ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, విజయవాడ : ఈరోజు గౌరవనీయులైన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజీపి) హరీష్ కుమార్ గుప్తా, %శ్రీగా% కుటుంబసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా ఆలయ డిప్యూటీ ఈవో ఎం. రత్నరాజు గారు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వీరికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదార్వచనం చేయగా డిప్యూటీ ఈవో గారు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటం వీరికి అందజేశారు.



# విద్యా వర ప్రదాయిని నమోస్తుతే







**-వైభవోపేతంగా వసంత పంచమి వేడుకలు**
**-ప్రత్యేక అలంకరణలో సరస్వతి అమ్మవారు**
**-అక్షరభ్యసలతో అలరించిన కొలనుభారతి దేవి ఆలయం**
**-అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య, శ్రీశైలం దేవస్థానం సూపరెండేంట్ నాగేశ్వరరావు. ఆత్మకూరు ఆర్టీఓ నాగజ్యోతి**

**కొత్తపల్లి: ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** మండలంలోని శివపురం గ్రామం శివారుల్లోని నల్లమల అటవీ ప్రాంతంలో స్వయంభూగా వెలసిన రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి దేవి గా వీరాజిల్లుతున్న ఆలయం కొలనుభారతి దేవి ఆలయం. ఏటా పిబ్రవరి మాసంలో మొదటి వారంలో సరస్వతి దేవి అమ్మవారి పుట్టిన రోజును పురష్కరించుకొని వసంత పంచమి వేడుకలు నిర్వహించడం ఇక్కడి అనవాయితి. అదేరీతిలో ఆదివారం కొలనుభారతి క్షేత్రంలో ఈ ఏడాది వసంత పంచమి వేడుకలను ఆలయ ఈఓ రామలింగారెడ్డి, దేవాదాయ శాఖ జిల్లా ఇన్చార్జీ అసిస్టెంట్ కమీషనర్ మోహన్, ఆలయ చైర్మన్ వెంకటనాయుడుల ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇక్కడికి ఎక్కువగా భక్తులు వారి చిన్నారులకు విద్యాబుద్దులు ప్రసాదించాలని అమ్మవారిని దర్శించుకొని అక్షరాభ్యాసాలు చేయించుకోవడం అనవాయితి. ఎంతో వైభవో పేతంగా ఆలయంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు.

**సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు..** కొలనుభారతి దేవి అమ్మవారు భక్తులకు సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ పురోహితులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి ప్రాతఃకాలం నుంచి అమ్మవారికి అర్చనలు నిర్వహించారు..

**పట్టువస్త్రాల సమర్పణం......** శ్రీశైలం దేవస్థానం సూపరెండెంట్ నాగేశ్వరరావు, ఆలయ వేదపండితులతో కలసి ఉదయం కొలనుభారతి దేవికి ఆలయాన్ని చేరుకొన్నారు. అక్కడ వారికి ఆలయ పురోహితులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. వారు స్థానిక ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆర్డిఓ నాగజ్యోతి, సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, దేవాదాయ శాఖ జిల్లా ఇన్చార్జి అసిస్టెంట్ కమీషనర్ మోహన్. ఈఓ. రామలింగారెడ్డి, చైర్మన్ వెంకటనాయుడు, ఎంపీపీ కుసుమలత.తహసీల్దార్ ఉమారాణిలతో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు.....** వసంత పంచమి సందరరేగా సరస్వతిదేవి అమ్మవారిని నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమ అఖిల ప్రియ, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్,ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి పట్టాభి, జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి, తహసీల్దార్లు చంద్రశేఖర్ నాయక్, శ్రీనివాసులు, ఎంపీటీసీ శివన్న,సర్పంచు నిత్యలక్ష్మీదేవి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు నారాయణరెడ్డి, మునిరంగలు దర్శించుకున్నారు.

**వేడుకగా అక్షరాభ్యాసాలు.** అమ్మవారి పుట్టిన రోజు పురష్కరించుకొని వసంతపంచమి సందరరేగా ఆంధ్ర తెలంగాణ, ఇతర ప్రాంతాలనుంచి సుమారు 11500 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వారి చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసాలు చేయిస్తే సకల విద్యా బుద్ధులు ప్రాప్తిస్తాయని నమ్మకంతోకుటుంబ సమేతంగా చేయించుకున్న అక్షరాభ్యాసాలు వేడుకగా నిర్వహించారు. సమూహికంగా 510 మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు వేధపండితుల సమక్షంలో బీజాక్షరాలు దిద్దించి నిర్వహించారు.

**పటిష్ట భద్రత...** అమ్మవారిని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సీఐ సురేష కుమార్ రెడ్డి, ఎస్ఐ కేశవ ల ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చేపట్టారు. వాహనాల రాకపోకలతో ట్రాఫీక్ అంతరాయం కలగకుండా, అమ్మవారి దర్శనంలో, క్యూలైన్లలో భక్తులకు ఇబ్బదులు కలగకుండా. ఆలయ ప్రాంగణంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 50 మందిపోలీసు సిబ్బందితో భద్రత ఏర్పాటు చేశారు. అదేవిధంగా గోకరవం వైద్యశాల ఆధ్వర్యంలో వైద్యుడు విజయేంద్ర సిబ్బందితో కలసి ఆరోగ్య సమస్య తలెత్తిన వారికి 108 వాహనం ద్వారా ప్రథమ చికిత్సలు చేయడం, మందులు పంపిణీ చేయడం చేశారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో వసంత పంచమి వేడులకులు అంగరంగ వైభవంగా జరిగాయి.







## మానవత్వం చాటుకున్న అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్..



**అమలాపురం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పర్రపేటకు చెందిన కుంచె అనిల్ అనే వ్యక్తి కి శు క్రవారం రాత్రి లారి ఢీ కొని కాలు తెగి పడిపోవడంతో తీవ్ర గాయాలు అయి కాకినాడ లో ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం చేయించేందుకు డబ్బులు లేక ఎదురు చూస్తూ ఆక్సిడెంట్ చేసిన లారి ని ఆపి ఆందోళన చేపట్టారు స్థానికులు. ఆ సమయంలో అక్కడకు వెళ్లిన అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ మానవత్వం తో ఆలోచించి ముందు బాధితుడికి వైద్యం చేయించండి అంటూ తన వంతు సాయంగా 20వేల రూపాయలు ఇస్తున్నాను ఎవరికి తోచిన సాయం వారు చేయండి ఆనడంతో అక్కడే ఉన్న ఎమ్మార్వో 10 వేలు, ఎస్ఐ 10వేలు ,స్థానిక నాయకులతో పాటు అందరూ ఎవరికి తొసిన సాయం వారు చేసి రెండు లక్షల కు పైగా డబ్బులు పోగుచేసి గాయపడిన వ్యక్తికి వైద్యం కోసం అందించారు.లా అండ్ ఆర్డర్ కాపాడటమే కాకుండా మానవత్వంతో వ్యవహరించిన సిఐ ప్రశాంత్ కుమార్ తీరును అందరూ అభినందించారు...

## ప్రశాంతంగా ఉరుసు ఉత్సవాలు -బండలాగుడు కబడ్డీ పోటీలు



**బేతంచెర్ల ఫిబ్రవరి 2 పల్లె వెలుగు .** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామంలో గల శ్రీ శ్రీ అల్లా బకాష్ స్వామి ఉరుసు ఉత్సవ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. ఎటు వంటి అల్లర్లు లేకుండా బేతంచెర్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ బాబు పర్యవేక్షణలో ప్రశాంతం గా జరిగాయి.ఉరుసు వేడుకలలో భాగంగా ఆదివారం నాడు గ్రామములోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రోండ్ నందు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు, నిర్ణీత లైన్ల నడుమ,ట్రాక్టర్ రివర్స్ నడుపు పోటీలు,బండలాగుడు ఎద్దుల పోటీలను నిర్వహించడం జరిగింది, గెలిచిన ఎద్దుల జతలకు, కబడ్డీ పోటీలలో గెలిచిన టీం లకు,ట్రాక్టర్ రివర్స్ లో నడిపిన వారికి, శ్రీ అల్లా బకాష్ దర్గా కమిటీ, రంగాపురం గ్రామ పెద్దలు, రైతులు ఈ పోటీలలో గెలిచిన వ ృషభ రాజములకు,కబడ్డీ పోటీలో గెలిచిన టీం లకు, ట్రాక్టర్ రివర్స్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రతి సంవత్సరం ఈ ఉరుసును గ్రామ పెద్దలు ఆనవాయితీగానిర్వహిస్తారు



# మేరీమాత ఉత్సవాల ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి



## కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ (పల్లె వెలుగు ప్రతినిధి సిరివెళ్ల** నాగరాజు) ఫిబ్రవరి 9, 10, 11వ తేదీల్లో జరిగే గుణదల మేరీ మాత ఉత్సవాలలో విజయవాడ నగరపాలక సంస్థ వారు చేసే ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా బెత్లెహేమ్ నగర్, ఏలూరు రోడ్ ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని. ఉత్సవాలకు వచ్చే మేరీ మత భక్తులకు విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే త్రాగునీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ నిత్యం పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు,



సూపరిండెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెహికల్ డిపో యేసు పాదం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వేల గొంతుకల చలో హైదరాబాద్ జయప్రదం చేయండి.

**పగడం నాగరాజు మాదిగ.**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు.**

**నందికొట్కూరు ఫిబ్రవరి 2 (పల్లె వెలుగు** ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నగరంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందక ృష? మాదిగ నాయకత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకై నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు పగడం నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం నందికొట్కూరు మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పుల వేయి గొంతుకల వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ నాయకులు బోరెల్లి శేషన్న బోరెల్లి రాముడు లతో కలిసి విడుదల చేశారు . అనంతరం వీధుల వెంట ఎమ్మార్పీఎస్ పోస్టర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దేవదాసు, బోరెల్లి శివ, అశోక్, ప్రేమ్ రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.



పల్లె వెలుగు

సోమవారం 03-02-2025

# మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన.



**నందికొట్కూరు ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** నంద్యాల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోనే స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయం లో గీత కులాల వారు దరఖాస్తు చేసుకునే విధానం పై ఎక్సైజ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో దరఖాస్తు నమోదు వివరాలను వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి, జూపాడుబంగ్లా మండల పరిధిలో ఈడిగ కులస్తులకు రెండు మద్యం దుకాణాలు, పగిడ్యాల మండలంలో ఒక మద్యం దుకాణం ను గౌడ కులస్తులకు కేటాయించమన్నారు. ఒక్క అప్లికేషన్ ఫీజు 2 లక్షలు, లైసెన్స్ ఫీజులో సగం మాత్రమే చెల్లించలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఒక వ్యక్తి ఒక దుకాణానికి ఎన్ని దరఖాస్తు లు చేసుకున్న ఒక దుకాణ మాత్రమే కేటాయిస్తామన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి 5 తేదీ అని ఆయన వెల్లడించారు. పూర్తి వివరాలకు కార్యాలయము నందు సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కల్లుగీత కులాల వ్యక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ట్రావెల్స్ బస్సు క్లీనర్ మృతి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ శివార్లలోని పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిలో ఆదివారం తెల్లవారుజామున ఆరెంజ్ ట్రావెల్స్ చెందిన బస్సు ప్రమాదానికి గురైన ఘటనలో బస్సు క్లీనర్ మురారి యూకేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మ ృతి చెందాడు. కడప నుండి హైదరాబాదు వైపు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బస్సు డ్రైవర్ అతివేగం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. రూరల్ ఎస్సై హరిప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.




# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని కొలనుభారతి క్షేత్రంలో వెలసిన సరస్వతి అమ్మవారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన వసంత పంచమి వేడుకలకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా తన కుమారుడు భూమా వీర నాగిరెడ్డికి అక్కడే సరస్వతి అమ్మవారి సమక్షంలో అక్షరభ్యాసం చేయించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కొలనుభారతి సంగమేశ్వరము క్షేత్రాలను అభివ ృద్ధి చేసింది కృషి చేశానని ఇప్పుడు కూడా మన రాష్ట్రంలో ఏకైక సరస్వతి క్షేత్రం శ్రీ కొలనుభారతి మాత్రమే ఉందని ఆలయ అభివ ృద్ధికి తన వంతుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు



# ఆళ్లగడ్డ పట్టణానికి చేరుకున్న నరసింహుని పారువేట పల్లకి పల్లకికి ఘన స్వాగతం పలికిన భక్తులు





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారవేట ఉత్సవ పల్లకి ఆదివారం మధ్యాహ్నం ఆళ్లగడ్డ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా నరసింహుని పల్లకికి పట్టణ పెద్దలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఉత్సవ తెలుపు వద్ద టీడీపీ నాయకులు ఎస్వి ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలు చేశారు.


ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.





# ఆస్పత్రికి వెళ్లి పింఛన అందజేసిన సచివాలయ ఉద్యోగి...

## పశు సంవర్ధక శాఖ ఉద్యోగి షేక్ ముజమిల్.



**మర్రిపాడు ఫిబ్రవరి 02 పల్లె వెలుగు** : రాష్ట్ర వ్యాప్తంగా ఫించన్ నగదును 1వ తేది పంపిణీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే...సచివాలయ ఉద్యోగులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మర్రిపాడు మండలం,పడమటినాయుడు పల్లి గ్రామానికి చెందిన శిల్పం బట్ట రామయ్య గత కొంత కాలం నుండి కాన్సర్ బారినపడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పడమటినాయుడు పల్లి సచివాలయ పశు సంవర్ధక శాఖ ఉద్యోగి షేక్ ముజమిల్ పడమటినాయుడు పల్లి గ్రామం నుండి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో చికిత్స పొందుతున్న శిల్పం బట్ట రామయ్య కు రిమ్స్ ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందించాడు.ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న రామయ్య కుటుంబ సభ్యులు పశు సంవర్ధక శాఖ ఉద్యోగి షేక్ ముజమిల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# శికారి పేటలో నాటుసారా స్థావరాలపై పోలీస్ దాడులు.



**నందికొట్కూరు ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** జిల్లా ఉన్నతాధికారు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోనే నీలి షికారి పేటలో సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నాటుసారా తయారి స్థావరాలపై ఆకస్మిత దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో సార తయారీ సిద్ధం చేసిన బెల్లం ఉట బిందెలను, తయారీకి ఉపయోగించే వస్తువుల సామాగ్రిలను ధ్వంసం చేసినట్లు సీఐ వెల్లడించారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నారసారా తయారీ చేసిన, విక్రయించిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దాడుల్లో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# లక్ష డప్పుల.. వెయ్యి గొంతుకల చలో హైదరాబాద్ పోస్టర్లు విడుదల.



**నందికొట్కూరు ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** నందికొట్కూరు పట్టణంలో ఏబీయం పాలెం, ఇందిరానగర్, మారుతి నగర్ లలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్ రాజు మాదిగ, పట్టణ అధ్యక్షులు ఏసన్న మాదిగ ఆధ్వర్యంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికల విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నియోజవర్గ సమన్వయకర్త కె.వి రమణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై చలో హైదరాబాద్ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజవర్గ సమన్వయకర్త కె.వి.రమణ మాదిగ మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష? మాదిగ హైదరాబాద్ నగరం నందు లక్ష డబ్బులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మాదిగ మాదిగ ఉపకలాల ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి చూపించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంనకు మాదిగ బిడ్డలు డప్పులతో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష?, పట్టణ ప్రచార కార్యదర్శి రాము మాదిగ, అశోక్ మాదిగ, మరియు ఏబీయం పాలెం , ఇందిరానగర్, మారుతి నగర్ చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

## మిట్టమీది బాలస్వామి

## దొర్నిపాడు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు



**కర్నూలు పల్లె వెలుగు** .... ఫిబ్రవరి 7న జరిగే లక్షలప్పుల కార్యక్రమాన్ని చేయాలని మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి కరపత్రాలను విడుదల చేశారు.

అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలస్వామి మాట్లాడుతూ 7వ తేదీన జరగబోయే లక్ష డప్పుల కార్యక్రమాన్ని నిర్లక్ష్య ధోరణి లేకుండా విజయవంతం చేయాలని ఆయన మండలానికి సంబంధించిన నాయకులకు తెలియజేశారు. మాదిగల ఐక్యతను చాటాలని ఆయన నాయకులకు తెలియజేశారు.కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ బాల లింగం మాధవయ్య ,గుర్రప్ప ఓబులేష్.తదితరులు పాల్గొన్నారు

# మస్క్ గుప్పిట యూఎస్ వేతనాల రహస్యం

**అంతర్జాతీయపల్లె వెలుగు ఫిబ్రవరి 02:-** అమెరికా ట్రెజరీ నుంచి చెల్లించే వేతనాలను పరిశీలించడానికి డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీకి యాక్సెస్ ఇచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ డెస్క్: అమెరికాలో డిపార్ట్మెంట్ అఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (%ణూ+జు%) శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ (%జుశ్రీశీఅ వీబంఎ%) నిర్వహిస్తున్నారు. తాజాగా యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్.. డోజ్కు అమెరికా ఫెడరల్ పేమెంట్ సిస్టమ్ యాక్సెస్ ఇచ్చినట్లు న్యూయార్క్ టైమ్స్ నివేదిక పేర్కొంది. దీని ద్వారా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడం, ఇతర సంస్థలకు నిధులు కేటాయించడం మొదలైన విషయాలను డోజ్ పరిశీలించి అధ్యక్షుడికి సలహాలు, సూచనలు ఇస్తుంది. వ ృథా ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ వ్యవస్థలో సమూలమార్పులే లక్ష్యంగా పని చేస్తున్న మస్క్ బ ృందానికి ఇది ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ ట్రెజరీ డిపార్ట్మెంట్ ప్రభుత్వ నిధుల నుంచి ప్రతి సంవత్సరం 2 ట్రిలియన్ల కంటే ఎక్కువ చెల్లింపులను జరుపుతోంది. సామాజిక భద్రతా చెల్లింపులు, పన్ను వాపసులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు వేతనాలు, గ్రాంట్లు పొందే కొన్ని మిలియన్ల వ్యక్తుల వ్యక్తిగత సమాచారం ఇందులో ఉంటుంది. ఈ వివరాలన్నింటినీ పరిశీలించడానికి మస్క్ నేత ృత్వంలోని డోజ్కు అనుమతిస్తున్నట్లు యూఎస్ సెనేటర్ రాన్ వైడెన్ ధ్రువీకరించారు. అయితే ప్రభుత్వ కార్యకలాపాల్లో ఎటువంటి జోక్యం చేసుకోదని వెల్లడించారు. ట్రెజరీ విభాగంలో ఉన్న అధికారులు నిధుల దుర్వినియోగం చేయకుండా, అనవసర చెల్లింపులు చేపట్టకుండా ఉండడానికి తాము క ృషి చేస్తున్నామని ఎలాన్ మస్క్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. డోజ్ (%ణూ+జు%)కు వివేక్ రామస్వామి (%ఎఱజవని ఝుఖింఘుఎ%) తో పాటు టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ (%జుశ్రీశీఅ వీబంఎ%)లను సంయుక్త సారథులుగా తొలుత ట్రంప్ నియమించిన విషయం తెలిసిందే. వ ృథా ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తుంది. ఒహైయో గవర్నర్గా పోటీ చేసేందుకు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో వివేక్ డోజ్ నుంచి



వైదొలగాలని నిర?యం తీసుకొన్నారు. అప్పట్లో మస్క్ తో విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఒహైయో గవర్నర్ ఎన్నికలు నవంబర్ 2026లో జరగనున్నాయి.

# ప్రైవేట్ ధీటుగా ఈ ప్రభుత్వ(ఆదర్శ) పాఠశాల...

**రంగం ఏదైనా సరే...... ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్న ఉపాధ్యాయ బ ృందం....**

**ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందరరేగా వ్యాస రచన పోటీలలో మొదటి స్థానం కైవసం చేసుకున్న రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థినీ సునీత.....**




**రుద్రవరం ప్రతినిథి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా నందు ఎస్.పి.జి స్కూల్ లో ఆదివారం నిర్వహించిన ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందరరేగా, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా లో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు సునీత, సంధ్య, మనోహర్ పాలుగొన్నారు. వ్యాసరచనలో చక్కటి ప్రతిభ కనబరిచిన సునీత ను అభినందించారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యార్థులకు ధీటుగా ఎమ్ .సునీత బాగా రాసి మొదటి స్థానం కైవసం చేసుకుంది. మెమోంటో ప్రశంసా పత్రము, ముఖ్య అతిథుల చేతుల నుండి అందుకున్నారు. మొదటి స్థానం కైవసం చేసుకున్న సునిత ను మంచి తరీదు ఇచ్చిన బొటని ఉపాధ్యాయులు నారాయణ, లలిత, మరియు అగ్రికల్చర్ జ్యోతి ప్రియా ను, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బ ృందం అభినందించారు.



# దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిన కేంద్ర బడ్జెట్



పల్లె వెలుగు

**ప్రతినిధి ఫిబ్రవరి 02:-** మరోసారి ఆంధ్రరాష్ట్ర ప్రజలను మోసగించిన కేంద్ర ప్రభుత్వం

2025-26 వార్షిక కేంద్ర బడ్జెట్లో అంకెల గారడీలతో మరోసారి దేశ ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసగించిందని, మన దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టిందని %ూణూఖ% రాష్ట్ర అధ్యక్షులు %ూ.వీ.ఐ%.రఫీ

విమర్శించారు. ఈ సందరరేగా %ూణూఖ% రాష్ట్ర అధ్యక్షులు %ూ.వీ.ఐ%.రఫీ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 లక్ష్యం అంటూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26(50,65,345 కోట్ల) బడ్జెట్ సంపన్నులకు కార్పొరేటర్ రంగానికి మేలు చేసేది తప్ప, సామాన్యులకు ,రైతులకు ,కార్మికులకు ఏం ప్రయోజనం లేదని %ూణూఖ% రాష్ట్ర అధ్యక్షులు %ూ.వీ.ఐ%.రఫీ విమర్శించారు. దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి కేవలం 25 శాతం(1,71,437 కోట్లు) కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు. వ్యవసాయ కూలీలు,కౌలు రైతుల గురించి కనీస ప్రస్తావన లేకుండా పోయిందని ఆరోపించారు. అంతేకాకుండా పంటలకు గిట్టుబాటు ధరలు ,కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం దారుణమని తెలిపారు. ఈ ఏడాది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేవలం 86 వేల కోట్లు కేటాయించడం చూస్తే గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులను కాలు రాస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు సిద్ధమవుతూనే, కార్పొరేట్లకు ఊడిగం చేసే వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు . ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ గా పరిగణించాలని తెలిపారు .విద్య వైద్య రంగానికి సహితం అరకొర నిధులు కేటాయించారని అన్నారు. ఆదాయపు పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం మినహాయించి ,బడ్జెట్లో అంకెల గారడీలు తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు.

కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఊసే ఎత్తకపోవడం దారుణమని, మరోసారి కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశలపై ఆవిరి చల్లిందని అన్నారు. విభజన హామీలను పక్కనపెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపిందని ఆరోపించారు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి ,ట్రిబుల్ ఐటీ ,గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ ,దుగ్గిరాజుపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్ ,వైజాగ్ స్టీల్ ప్లాంట్ ,వెనుకబడిన సీమా, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే ఈ బడ్జెట్లో లేకపోవడం దారుణం అన్నారు. మొత్తం మీద సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న ఏ తక్షణ సమస్యను బడ్జెట్లో ప్రస్తావించలేదని తెలిపారు. కాబట్టి బడ్జెట్ పేరుతో జరుగుతున్న ఈ అంకెల గారడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, అటువంటి ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల ఆర్థిక పత్రానికి వ్యతిరేకంగా ,ఐక్యంగా జరిగే నిరసన కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పేకాట శిబిరం పై దాడి

**ఏలూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొనంగి గ్రామ శివారులలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్న సమాచారాన్ని ఏలూరు రూరల్ ఎస్సై దుర్గాప్రసాద్ అందుకుని ఆదివారం రాత్రి పేకాట శిబిరంపై దాడి చేశారు అక్కడ పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 29 వందల నగదు తో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఏలూరు రూరల్ ఎస్సై దుర్గ ప్రసాద్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రొద్దుటూరు అర్బన్ పిఎస్ పరిధిలో హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్, ఆర్ సి,లపై అవగాహన కల్పించిన ప్రొద్దుటూరు అర్బన్ సిఐ గోవిందరెడ్డి



**ప్రొద్దుటూరు ప్రతినిధి ఫిబ్రవరి 02:పల్లె వెలుగు –** జిల్లా ఎస్పీ శ్రీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు, %ూణూూ% భావన గారి సూచనల మేరకు ప్రొద్దుటూరు అర్బన్ పి.ఎస్ లో %జ×% గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్, హెల్మెట్ ,రోడ్ సేఫ్టీ పై అవగాహన సూచనలు సూచించారు, మైనర్లకు బైకు ఇచ్చి బయటికి పంపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము .హెల్మెట్, లైసెన్స్,ఆర్ సి, లేకుండా తిరిగితే చర్యలు తప్పవు .సైలెన్సర్ తీసి భారీ శబ్దాలు చేసిన వారికి చట్టపరమైన శిక్ష తప్పదు .బైక్ నడిపేటపుడు తప్పనిసరిగా హెల్మెట్, ఆర్ సి , లైసెన్స్ కలిగి ఉండాలని, క్రమశిక్షణ తో వాహనాలు నడపాలన్నారు, అతి వేగం తో డ్రైవింగ్ చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కులగణన, సామాజిక సర్వేలో 3.50 కోట్ల మంది వివరాలిచ్చారు: మంత్రి ఉత్తమ్

**వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు.**

**హైదరాబాద్:** వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి అన్నారు. ప్లానింగ్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిక అందజేశారు. కులగణన అంశంపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ ముగిసిన అనంతరం ఉత్తమ్కుమార్రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో సామాజిక, కులగణన సర్వే చేపట్టామన్నారు. “స్వాతంత్ర్యం పూర్వం నుంచి మనదేశంలో జనగణన జరుగుతోంది. అసలైన పేదలను గుర్తించేందుకు కులగణన మాత్రం జరగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించింది. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణకు కులగణన చేపట్టాం. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం (3.50 కోట్ల మంది) మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం (16లక్షల మంది) వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి ఇతర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగింది. సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా.. అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈనెల 4న మంత్రివర్గం ముందు కులగణన సర్వే నివేదిక ప్రవేశపెడతాం. కేబినెట్లో చర్చించి వెంటనే శాసనసభలో ప్రవేశ పెడతాం. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకెళ్తోంది” అని మంత్రి ఉత్తమ్ వివరించారు. సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేలోని ముఖ్యాంశాలు...

తెలంగాణలోని 3.54.77.554 మంది వివరాల నమోదు.
మొత్తం 1,12,15,131 కుటుంబాల వివరాలు నమోదు
కులగణన సర్వేలో పాల్గొన్న జనాభా 96.90 శాతం
సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం
కులగణన సర్వే ప్రకారం రాష్ట్రంలో ఎస్సీల జనాభా 17.43 శాతం
ఎస్టీల జనాభా 10.45 శాతం
రాష్ట్రంలో బీసీల జనాభా 46.25 శాతం
ముస్లిం మైనారిటీల బీసీల జనాభా 10.08
ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల జనాభా 56.33 శాతం
ముస్లిం మైనారిటీ ఓసీల జనాభా 2.48 శాతం
రాష్ట్రంలో మొత్తం ముస్లిం మైనారిటీల జనాభా 12.56 శాతం
రాష్ట్రంలో మొత్తం ఓసీల జనాభా 15.79 శాతం



## నరసింహస్వామిని దర్శించుకున్న డిఎస్పి ప్రమోద్

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట ఉత్సవ పల్లకి ఆదివారం మధ్యాహ్నం ఆళ్లగడ్డ పట్టణానికి చేరుకుంది. ఈ సందరరేగా నరసింహుని పల్లకికి పట్టణ పెద్దలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఉత్సవ తెలుపు వద్ద సాంప్రదాయ ప్రకారం ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ పట్టణ సీఐ చిరంజీవి ఎస్ఐ నగిన పోలీస్ సిబ్బంది స్వామివారిని దర్శించుకున్నారు.పల్లకి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఫిబ్రవరి 7న హాలో మాదిగ.. చలో హైదరాబాద్ తరలి రండి.

**కోట ప్రభాకర్ మాదిగ. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి.**



**నందికొట్కూరు /మిడ్తూరు ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరం నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందక ృష? మాదిగ నాయకత్వంలో నిర్వహించే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి కోట ప్రభాకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మిడ్తూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మండల అధ్యక్షులు బి సతీష్ మాదిగ, గోపాలం వెంకటరమణ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం పై ఎం ఎస్ పి మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కోట ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో విస్త ృతంగా ప్రచార చేపట్టారు. ఈ సందరరేగా ఆయా గ్రామాలలో ప్రధాన కూడలిలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ తీరును ఎండగట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కొరకు చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరుకు ఫలితంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టు న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని హైదరాబాద్ మహానగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగ మాదిగ ఉపకులాలకు చెందిన ప్రజలు డప్పులతో భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దేవన్న మాదిగ, జి వెంకటరత్నం, రాజన్ బాబు, హుస్సేన్, భరత్, ఆనంద్,మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన షమీన్ భాష

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 02 . పల్లె వెలుగు** చింత కుంట్ల గ్రామానికి నిండు గర్ణి మహిళ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం. చేరినది మహిళను పరీక్షించిన వైద్యులు. మహిళకు ఆపరేషన్ చేయాలి బ్లడ్ తక్కువగా ఉన్నదని పేషెంట్ బంధువులకు వైద్యులు తెలిపారు. వారి బంధువులు మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్లడ్ మురళిని సంప్రదించగా. వెంటనే స్పందించి. బ్లడ్ అవసరమని వాట్సప్ గ్రూపులో ఫార్వర్డ్ చేయగానే వెంటనే స్పందించి షమీన్ భాష ఏ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. ఈ సందరరేగా బ్లడ్ మురళి మాట్లాడుతూ ఆపదలో ఉన్న గర్ణి మహిళకు రక్తదానం చేయడం గర్వించదగ్గ విషయమని. ప్రతి ఒక్కరూ ఇతన్ని ఆదర్శంగా తీసుకొని ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడానికి ఎల్లవేళలా ముందుండాలని కోరుకుంటున్నా ను .బ్లడ్ మురళి. సభ్యుడు హుస్సేన్ వలి పేషంటు బంధువులు. రక్తదాతను మనసూర్తిగా అభినందించారు.



# జీవితంలో ఒక్కసారైనా ఈ రైల్వేస్టేషన్ కు వెళ్లిరండి

**బెంగళూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** ప్రపంచంలోని అన్ని దేశాలు వేరు.. భారతదేశం వేరు. భౌగోళిక స్వరూపంగానే కాకుండా ఎన్నో ప్రక ృతి సౌందర్యాలకు నెలవు. ఇటువంటి కర్మభూమిలో జన్మించడం కూడా ఎంతో అద ృష్టమని ఆధ్యాత్మికవేత్తలు పదే పదే చెబుతుంటారు. ఇంతటి గొప్పదేశంలో ఎన్నో అందాలు కొలువు తీరాయి. అలాగే భారతీయ రైల్వే కూడా ఒక రైల్వే స్టేషన్ ను అదుతేమైన ప్రదేశంలో నిర్మించింది. చుట్టూ పచ్చటి కొండలు, పొగమంచుతో కప్పబడి ఉంటుంది. రైలు కూతను బట్టి బండి వస్తుందని అర్థం చేసుకోవాలి. ప్రక ృతి రమణీయత మధ్య అలరారే ఆ స్టేషన్ కరా?టక రాష్ట్రంలో ఉంది. పేరు కార్వార్ రైల్వేస్టేషన్. ఉత్తర కన్నడ జిల్లాలో ఉంటుంది. కొంకణ్ రైల్వేలో భాగం.

**కరా?టక కాశ్మీర్ అంటారు** కార్వార్ ను కరా?టక కాశ్మీర్ అని పిలుస్తారు. ఇక్కడి రైల్వేస్టేషన్ ను 1994లో నిర్మించారు. ఇక్కడి నుంచి జైపూర్, బెంగళూరు, ఢిల్లీ, ఎర్నాకుళం, ముంబయి, ఇండోర్, కోయంబత్తూరు, అజ్మీర్, తిరువనంతపురం, రత్లాం, మధురై లాంటి ప్రధాన నగరాలను కలుపుతూ కొంకణ్ రైల్వేద్వారా అనుసంధానం చేయబడింది. ఈ స్టేషన్ ను వీక్షించేందుకు, చుట్టుపక్కల అందమైన ప్రదేశాలను తిలకించేందుకు పర్యాటకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. కొంకణ్ రైల్వే మార్గంలో ప్రయాణం చేయాలని ప్రతి భారతీయుడి కల. అత్యంత కఠినమైన పరిస్థితులను తట్టుకొని ఈ రైల్వేమార్గాన్ని భారతీయ రైల్వే నిర్మించింది.



**అన్నీ అధునాతన సౌకర్యాలే**

మారుతున్న కాలానికి అనుగుణంగా భారతీయ రైల్వే ప్రయాణికులకు ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభూతిని అందుబాటులోకి తెస్తోంది. అందుకు రైళ్లల్లో అధునాతన సౌకర్యాలను కల్పిస్తోంది. త్వరలోనే ప్రవేశపెట్టబోతున్న వందే భారత్ స్లీపర్ రైలులో అన్నీ ఆటోమేటిక్ డోర్లే ఉంటాయి. అలాగే టాయిలెట్లలో కొత్త సౌకర్యాలను ప్రవేశపెట్టారు. సీసీ కెమెరాలతోపాటు రాబోయే స్టేషన్ అనౌన్స్ మెంట్, ఫస్ట్ ఏసీలో వేడినీటి షవర్, మాడ్యులర్ టాయిలెట్, మాడ్యులర్ ప్యాంట్రీ లాంటివి ఉన్నాయి. లోపలికి దుమ్ము రాదు. క్రాష్ బఫర్లు, కప్లర్లు అమర్చారు

# నూతన కమిటీని ఎన్నుకున్న మల్లికార్జున కాలనీవాసులు



**కీసర పల్లె వెలుగు ఫిబ్రవరి 02:-** నాగారం మల్లికార్జున నగర్ కాలనీవాసులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. 5 ఓట్ల మెజారిటీతో వరుసగా 2వ సారీ కూడా అధ్యక్షుడిగా కిస్తిగారి రవిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కె.సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి గా సి.హెచ్. మాచార్యని ఎన్నుకున్నారు. ఆర్.క ృష? సంయుక్త కార్యదర్శి గా, కోశాధికారి గా డి.క ృష? , ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రకాష్ కుమార్ని ఎన్నుకున్నారు. ఈ సందరరేగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నన్ను రెండవసారి అధ్యక్షునిగా గెలిపించడం సంతోషం అని అందరికీ అందుబాటులో ఉండి కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికై క ృషి చేస్తామని చెప్పారు.

# ముగిసిన బిజెపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం...



అధ్యక్షత వహించిన నియోజకవర్గ కోఆర్డినేటర్ మోమిన్ షబానా

ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు..

**నంద్యాల జిల్లా :-ఆత్మకూరు ప్రతినిధి :-ఫిబ్రవరి 03 పల్లె వెలుగ** ఆదివారం నాడు ఆత్మకూరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మోమిన్ షబానా ఆధ్వర్యంలో శ్రీశైలం నియోజకవర్గం విస్త ృతస్థాయి సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు అభిరుచి మధు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులతో పాటు నియోజకవర్గ స్థాయిలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో భవిష్యత్తులో పార్టీ అభివ ృద్ధికి పాటుపడాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.. కూటమి ప్రభుత్వంతో కలిసి మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా చేపడతామని ఈ సందరరేగా తెలిపారు..అంతకుమునుపు నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అభిరుచి మధు నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు..

# భువనేశ్వరి, బాలయ్య మధ్య నలిగిపోతున్నాను... చంద్రబాబు చమత్కారం

## బాలక ృష?కు పద్మభూషణ్ తన ఫాంహౌస్ లో ఫ్యామిలీ పార్టీ ఏర్పాటు చేసిన నారా భువనేశ్వరి హాజరైన చంద్రబాబు ఆద్యంతం ఉల్లాసంగా కార్యక్రమం

నందమూరి బాలక ృష?కు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మభూషణ్ ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, తన అన్నయ్య బాలక ృష? గౌరవార్థం సొంత ఫాంహౌస్ లో నారా భువనేశ్వరి గ్రాండ్ గా పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కుటుంబ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంకా, ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి, నారా, నందమూరి కుటుంబ సభ్యులు హాజరైన ఈ ఫ్యామిలీ పార్టీ ఆద్యంతం ఉల్లాసంగా సాగింది. ముఖ్యంగా, చంద్రబాబు తన చమత్కారాలతో అందరినీ నవ్వించారు. నారా భువనేశ్వరి కూడా చంద్రబాబుతో కొన్ని సరదా వ్యాఖ్యలు చేయడం ఈ కార్యక్రమంలో నవ్వులు పూయించింది. నారా భువనేశ్వరి తన భర్త చంద్రబాబుకు వేదికపై మైక్ అందిస్తూ... ఏమండీ ఒకసారి ఇలా రండి... బాలా గురించి కొన్ని మాటలు మాట్లాడండి... అయితే ఐదు నిమిషాల్లో స్పీచ్ అయిపోవాలి... ఇదేమీ రాజకీయ ప్రసంగం కాదు... గంటలు గంటలు మాట్లాడొద్దు అని అన్నారు. తన అర్ధాంగి మాటలకు నవ్వుతూనే మైక్ అందుకున్న చంద్రబాబు... అన్నాచెల్లెళ్లను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “ఇది నిజంగా అదుతేమైన సాయంత్రం. ఒకవైపున బాలయ్య... మరోవైపు అంతే పవర్ ఫుల్ అయిన భువు (భువనేశ్వరి)... ఇద్దరి మధ్యన నేను నలిగిపోతున్నా... వీళ్లిద్దరి మధ్యన ఉంటే చాలా ప్రమాదం! ఈ ఫ్యామిలీ పార్టీ గురించి కూడా నాకేమీ తెలియదు.... ‘నేనేం చేస్తానో మీకు ఎవరికీ చెప్పను... నా అన్నయ్యకి నేను చేయబోయే కార్యక్రమం నా అభిమానంతో చేస్తున్నాను... ఇందులో మీకెవరికీ ప్రమేయం లేదు... ఇది నా అభిమతం’ అని చెప్పి భువనేశ్వరి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది”




అని చంద్రబాబు వివరించారు. ఇక, తన బావమరిది బాలక ృష?ను చంద్రబాబు ఈ సందరరేగా పొగడ్తల్లో ముంచెత్తారు. “నిన్నటిదాకా అల్లరి బాలయ్య... ఇప్పుడు పద్మభూషణుడు... ఎన్టీఆర్ ను గుర్తుపెట్టుకునేలా బాలయ్య నడుచుకుంటున్నారు... అందుకు నేను గర్విస్తున్నాను. బాలయ్య అన్ స్టాపబుల్ కెరీర్ లో ఇదొక మైలురాయి. ఆయనకు పద్మభూషణ్ రావడం మా కుటుంబానికి గర్వకారణం. మా కుటుంబంలో ఇంతపెద్ద అవార్డు రావడం ఇదే ప్రథమం. మా కుటుంబం అంతా ఎంతో ఆనందిస్తోంది. కెరీర్ పరంగా చూస్తే బాలయ్య నాకంటే సీనియర్. ఆయన 1974లో తొలి సినిమా చేస్తే, నేను 1978లో తొలిసారి ఎమ్మెల్యే అయ్యాను. బాలక ృష? పైకి అల్లరిగా కనిపించినా, లోపల డెప్త్ ఉంది, ఒక డెడికేషన్ ఉంది. గొప్ప మానవతా ద ృక్పథం ఉన్న వ్యక్తి. క్యాన్సర్ ఆసుపత్రిని అదుతేంగా తీర్చిదిద్దారు. బాలయ్య టేకోవర్ చేసిన తర్వాత క్యాన్సర్ ఆసుపత్రి దేశంలోనే అగ్రగామి ఆసుపత్రుల్లో ఒకటిగా పేరుతెచ్చుకుంది. అందుకు నేనెంతో గర్విస్తున్నాను.

ముచ్చటగా మూడు సార్లు హిందూపురంలో ఎమ్మెల్యేగా గెలిచిన బాలయ్య... అప్పుడప్పుడు ఆయన అర్ధాంగి వసుంధరకు టికెట్ ఇవ్వమని అడుగుతుంటాడు. మరి కావాలనే ఆ విధంగా అడుగుతాడో, లేక ఆమెను మెప్పించడానికి అడుగుతాడో అర్థం కాదు” అంటూ చంద్రబాబు నవ్వులు పూయించారు.

# రాష్టానికి తగిన నిధులు కేటాయించకపోవడం దురద ృష్టకరం....

## తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి



**హైదరాబాద్ పల్లె వెలుగు బ్యూరో ఫిబ్రవరి 02:-** ప్రారంభమైన లోక్ సభ బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. ఈ సందరరేగా, తెలంగాణ తన సొంత ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ప్రశంసించారు. అయితే, ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మాత్రం రాష్ట్రానికి తగిన నిధులను కేటాయించకపోవడం దురద ృష్టకరం తెలంగాణ రాష్ట్రం మహిళా పారిశ్రామిక వేత్తలకు ఒక హబ్‌గా మారుతోందని కేంద్ర మంత్రి పేర్కొన్నా, మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా కేంద్రం నుంచి సహకారం లేకపోవడం విచారకరమని తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి... అన్నారు.. ఈ సందరరేగా మాట్లాడుతూ ముఖ్యంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ వంటి కీలక అభివ ృద్ధి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కనీస సహాయాన్ని కూడా ప్రకటించకపోవడం తెలంగాణ ప్రజలకు అన్యాయం. దేశ అభివ ృద్ధి అంటే అన్ని రాష్ట్రాలు ప్రగతి పథంలో సాగాల్సిందే. కానీ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆ సూత్రాన్ని పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయమన్నారు...

# ముంబయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడిన రిషి సునాక్

**భారత పర్యటనకు వచ్చిన రిషి సునాక్**
**వివిధ కార్యక్రమాలతో బిజీ**
**టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడనిదే ముంబయి పర్యటన పూర్తికాదంటూ ట్వీట్**




బ్రిటన్ మాజీ ప్రధాని, ఇనోసిస్ నారాయణమూర్తి అల్లుడు రిషి సునాక్ ప్రస్తుతం భారత్ లో పర్యటిస్తున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీగా ఉన్నారు. ముంబయి మహా నగరానికి వచ్చిన రిషి సునాక్ స్థానికులతో కలిసి ఉత్సాహంగా క్రికెట్ ఆడారు. దీనికి సంబంధించిన ఫొటోను సునాక్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. ముంబయి వస్తే టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడాల్సిందే... టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడకుండా ముంబయి పర్యటన పూర్తి కాదు అని ఈ భారత్ అల్లుడు పేర్కొన్నారు. 2022లో బ్రిటన్ ప్రధానిగా పగ్గాలు చేపట్టిన రిషి సునాక్... 2024 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. రెండేళ్ల పాటు ఆయన ప్రధానిగా కొనసాగారు. రిషి సునాక్... 2009లో ఇనోసిస్ నారాయణమూర్తి-సుధామూర్తి దంపతుల కుమార్తె అక్షత మూర్తిని వివాహమాడారు. రిషి సునాక్-అక్షత మూర్తి దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఇది భారత బడ్జెట్టా, లేక బీహార్ బడ్జెట్టా?: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

## నిన్న కేంద్ర బడ్జెట్ ప్రకటన బీహార్ కు అత్యధిక కేటాయింపులు చేశారంటూ కాంగ్రెస్ విమర్శలు తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వరా అంటూ జీవన్ రెడ్డి ఆగ్రహం

బీహార్ లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో, ఆ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో అత్యధిక కేటాయింపులు చేశారని బీజేపీపై విపక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది భారత బడ్జెట్టా లేక బీహార్ బడ్జెట్టా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వరా? అని మండిపడ్డారు. మెట్రో రైలు విస్తరణ అంశంపై కిషన్ రెడ్డికి బాధ్యత లేదా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల పసుపు బోర్డు ప్రకటించారని, కానీ బడ్జెట్ లో దానికి సంబంధించి ఎలాంటి నిధులు ప్రకటించలేదని విమర్శించారు.




## మార్కాపురం రైల్వే స్టేషన్ లిఫ్ట్ లో ఇరుక్కున్న ప్రయాణికులు..

ఆంధ్రప్రదేశ్ లోని మార్కాపురం రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు లిఫ్ట్ లో ఇరుక్కుపోయారు. పరిమితికి మించి జనం ఎక్కడంతో లిఫ్ట్ మధ్యలోనే ఆగిపోయింది. డోర్లు తెరుచుకోక, బయటకు వచ్చే మార్గం లేక ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. దాదాపు 3 గంటల పాటు లోపలే ఉండడంతో మహిళలు, పిల్లలు భయంతో కేకలు వేశారు. ప్రయాణికుల కేకలు విని రైల్వే పోలీసులు స్పందించారు. టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడంతో పోలీసులే స్వయంగా రంగంలోకి దిగారు. లిఫ్ట్ పైనుంచి లోపలికి దిగి, ఎమర్జెన్సీ మార్గంలో ప్రయాణికులను బయటకు తీసుకువచ్చారు. లిఫ్ట్ లో ఇరుక్కుపోయిన 14 మందిని క్షేమంగా బయటకు తెచ్చారు. లిఫ్ట్ లో చిక్కుకుపోయిన ప్రయాణికులు తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తున్నారు. 20 రోజుల్లో 33 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శనివారం ఒక్కరోజే 2.15 కోట్ల మంది పుణ్య స్నానాలు చేశారు. సోమవారం వసంత పంచమి నేపథ్యంలో 4 నుంచి 6 కోట్ల మంది భక్తులు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. మౌని అమావాస్య సందరరేగా చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో మరోసారి అవాంఛనీయ ఘటనలు జరగకుండా యూపీ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. కోల్డ్‌ప్లే సింగర్ క్రిస్ మార్టిన్ తన స్నేహితురాలు డకోటా జాక్సన్‌తో కలిసి కుంభమేళాకు వచ్చి పుణ్యస్నానమాచరించారు.

# టీడీపీ స్థలానికి ఎసరు!

**పాతికేళ్ల కిందట బాపట్లలో పార్టీ ఆఫీసు కోసం భూదానం**
**చంద్రబాబు పేరుతో 9.5 సెంట్లు రిజిస్టర్ చేయించిన అభిమాని**
**ప్రస్తుత విలువ రూ.1.5 కోట్లు.. దీనిపై ఎన్నడో కన్నేసిన భూ మాఫియా**
**నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్‌కు యత్నాలు**
**తాజాగా దొంగ పత్రాలతో రుణం కోసం యత్నం.. గుట్టురట్టు**
**టీడీపీ నేతల ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు**
**వారి అదుపులో నక్కా సత్తార్‌రెడ్డి.. మరో సూత్రధారి కూడా?**

ఆయన భూముల విలువ గురించి పదేపదే చెబుతుంటారు.. ప్రభుత్వ భూముల సంరక్షణకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తుంటారు. కానీ తన భూమినే కాపాడుకోవడం మరిచారు. ఆయన మరెవరో కాదు మన ముఖ్యమంత్రి చంద్రబాబే..! భూమాఫియా ఆయనకే శఠగోపం పెట్టేందుకు ప్రయత్నించిన వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. బాపట్ల పట్టణం రైలుపేటకు చెందిన టీడీపీ అభిమాని ముప్పా సుబ్బారావు అనే వ్యక్తి టీడీపీ కార్యాలయం కోసం 2000వ సంవత్సరంలో తొమ్మిదిన్నర సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. పైగా దానిని అధినేత చంద్రబాబు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు. విరాళంగా ఇచ్చిన స్థలం బాపట్లలోని శ్రీనివాసనగర్ పరిధిలోని సర్వే నంబరు 969-1లో ఉంది. ఇక్కడ భూముల ధరలు గత పదేళ్ల నుంచి భారీగా పెరుగుతూ వస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం ఆ స్థలం ధర దాదాపు రూ.కోటిన్నరగా ఉంది. ధరలు పెరుగుతుండడంతో భూ మాఫియా కన్ను ఖాళీగా ఉన్న ఆ స్థలంపై పడింది. 2010లోనే నకిలీ రిజిస్ట్రేషన్ల బాగోతం వెలుగులోకి వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఆరు సార్లు నకిలీ డాక్యుమెంట్లతో దానిని అమ్మాలని చూశారు. ఆ పత్రాలతో బాపట్లలోని ఓ బ్యాంకులో రుణం తీసుకోవడానికి తాజాగా యత్నించగా.. వీరి బాగోతం బయటపడింది. ఈ విషయం బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ ద ృష్టికి వెళ్లడంతో ఆయన ఆదేశాలతో టీడీపీ శేణులు ఆదివారం బాపట్ల టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు బాపట్ల మండలం కొత్తఓడరేవుకు చెందిన నక్కా సత్తార్‌రెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఆ స్థలం విషయంలో దొంగ డాక్యుమెంట్లు పుట్టించిన ఇతడికి.. ఈ తరహా మోసాలు వెన్నతో పెట్టిన విద్య అని విచారణలో వెల్లడైనట్లు సమాచారం. క ృషా? జిల్లా చల్లపల్లికి చెందిన ఓ వ్యక్తి పేరు మీద ఇప్పటికే పలుమార్లు లింక్ డాక్యుమెంట్లు స ృష్టించి అమ్మి రూ.కోట్లు కొల్లగొట్టాలనే పన్నాగానికి భూ మాఫియా తెరలేపింది. గతేడాది డిసెంబరులో సదరు వ్యక్తికి విక్రయించి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా ఏకంగా బాపట్ల మున్సిపాలిటీలో ఆ స్థలానికి పన్ను కూడా వేయించుకున్నారు. ఈ భూ మాఫియా ముఠాలో సత్తార్‌రెడ్డితో పాటు చీరాల మండలం పాలిబోయినవారిపాలేనికి చెందిన ఇంకో వ్యక్తి కూడా ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు విచారణలో తేలింది.



**వరుసగా వెలుగుచూస్తున్న మోసాలు..**

వైసీపీ పాలనలో భూ మాఫియా ఆగడాలకు నేతల దన్ను దొరకడంతో వారు రెచ్చిపోయారు. 2023లో దొంగ పత్రాలు స ృష్టించి ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ ఆసరాగా నరసరావుపేటలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించిన ఉదంతం ఇటీవలే వెలుగులోకి వచ్చింది. ఆ కేసులో నరసరావుపేట పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ప్రస్తుతం టీడీపీ కార్యాలయ స్థలాన్ని కాజేయాలని చేసిన భూమాఫియాకు వారితో సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది.

**ఇన్నేళ్లూ ఏం చేశారు?** పార్టీ కార్యాలయం కోసం పాతికేళ్ల కిందట టీడీపీ అభిమాని తొమ్మిదిన్నర సెంట్ల స్థలం విరాళంగా ఇస్తే రెండున్నర దశాబ్దాల్లో అక్కడ ఆఫీసు కట్టలేకపోవడంపై టీడీపీ శ్రేణులే అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నాయి. గతంలో దొంగ డాక్యుమెంట్లతో ఈ స్థలాన్ని విక్రయించడానికి ప్రయత్నాలు జరిగినప్పుడే జాగ్రత్తపడాల్సి ఉండగా.. నేతలు నిర్లక్ష్యం వహించారు. దానిని కాపాడుకునే ప్రయత్నాలు చేయలేదు. ఇప్పుడు దొంగ రిజిస్ట్రేషన్ అంశం ఆలస్యంగా వెలుగులోకి చూడడంతో ఆగమేఘాల మీద ఆ స్థలంలో బోర్డు ఏర్పాటు చేయడం కొసమెరుపు.


## కుంభమేళాలో కోల్డ్ ప్లే సింగర్...
## ఈవెంట్ కోసం కాదు పుణ్య స్నానం కోసమే...




ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు ఆదివారం ఓ ప్రత్యేక అతిథి హాజరయ్యారు. కోల్డ్ ప్లే కాన్సర్ట్ లలో తన పాటలతో యూత్ ను ఉర్రూతలూగిస్తున్న సింగర్ క్రిస్ మార్టిన్ శనివారం కుంభమేళాలో పాల్గొన్నారు. తన స్నేహితురాలు డకోటా జాన్సన్ తో కలిసి మహాకుంభ్ నగర్ కు చేరుకున్న క్రిస్ మార్టిన్... త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేశారు. ఈ జంట పుణ్య స్నానం చేస్తూ మహా శివుడికి నమస్కరిస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడంపై క్రిస్ మార్టిన్ సంతోషం వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల దేశంలోని వివిధ నగరాలలో కోల్డ్ ప్లే సంగీత కచేరీలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాలతో క్రిస్ మార్టిన్ బాగా పాప్యులర్ అయ్యారు. ముంబై, గుజరాత్ లలో జరిగిన షోలకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలోనే క్రిస్ మార్టిన్, డకోటా జాన్సన్ కుంభమేళాలో పాల్గొని పుణ్య స్నానం చేశారు.

## ఈ బడ్జెట్ తో మధ్య తరగతి ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు: విజయసాయిరెడ్డి

**నిన్న కేంద్ర బడ్జెట్ ప్రకటన**
**రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు**
**మిడిల్ క్లాస్ బడ్జెట్ గా ఇది గుర్తుండిపోతుందన్న విజయసాయి**




కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం నిన్న 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ లో ప్రకటించారు. దీనిపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ ఏడాది ప్రకటించిన బడ్జెట్ 'మిడిల్ క్లాస్ బడ్జెట్' గా గుర్తుండిపోతుందని తెలిపారు. పైగా ఇది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు రికార్డు స్థాయిలో 8వ బడ్జెట్ అని వెల్లడించారు. ఈ బడ్జెట్ తో దేశంలో మధ్య తరగతి ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఆదాయ పన్ను ఊరట, కస్టమ్స్ సుంకాలు తగ్గించడం, ద ృఢమైన ఆర్థిక సంస్కరణలతో... కష్టించి పనిచేసే కుటుంబాలకు ఈ బడ్జెట్ సాధికారత కల్పిస్తుందని పేర్కొన్నారు. దేశ అభివ ృద్ధి పథాన్ని మరింత బలోపేతం చేస్తుందని వివరించారు.


# బీసీ కోటాపై రేపు అసెంబ్లీ

**కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపైనా చర్చ**
**శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశం**
**దానికి ముందు రాష్ట్ర మంత్రివర్గ భేటీ**
**వర్గీకరణపై సబ్ కమిటీకి నేడు కమిషన్ నివేదిక**
**బీసీ రిజర్వేషన్లపై బూసాని కమిషన్ నివేదిక కూడా**
**వీటిపై మంత్రివర్గ సమావేశంలో చర్చ**
**రాష్ట్రంలో తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు?**
**'స్థానికం'లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం.. చట్టసవరణకు కేంద్రానికి వినతి!**
**11 వరకు పార్లమెంటు సమావేశాలు**
**కేంద్రం స్పందించకుంటే పాత రిజర్వేషన్ల మేరకే..**
**పార్టీ పరంగా బీసీలకు 42% టికెట్లు ఇచ్చే చాన్స్!**

స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. మంగళవారం శాసనసభ, మండలి ప్రత్యేక భేటీ జరగనుంది. దానికి ముందు ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై అజెండాను ఖరారు చేయనుంది. సమగ్ర ఇంటింటి సర్వే పేరిట కులాల వారీగా ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులపై సర్వే నిర్వహించిన ప్రణాళికా విభాగం.. సంబంధిత నివేదికను ఆదివారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలోని మంత్రివర్గ ఉపసంఘానికి సమర్పించింది. అలాగే ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేత ృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య న్యాయ కమిషన్ కూడా ఉత్తమ్ నేత ృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘానికి సోమవారం నివేదిక ఇవ్వనుంది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై విశ్రాంత అధికారి బూసాని వెంకటేశ్వరరావు నేత ృత్వంలో ఏర్పాటైన కమిషన్ కూడా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే, స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై సమీక్షించనున్నారు. అనంతరం ఈ అంశాలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమవనున్న సమావేశం.. ఈ అంశాలపై చర్చ ముగిసే వరకూ కొనసాగనుంది. బీసీ కేటగిరీ ముస్లింలతో కలుపుకొని రాష్ట్రంలో బీసీ జనాభా 56.33 శాతం మేరకు ఉన్నట్లు సమగ్ర కులగణన సర్వే తేల్చింది. ఈ వివరాల ఆధారంగానే బూసాని వెంకటేశ్వరరావు కమిషన్.. స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. కులగణన సర్వే ప్రకారం ఎస్సీ, ఎస్టీ జనాభా 27.88 శాతం మేరకు ఉంది. అంటే వారికి స్థానిక సంస్థల్లో 27 నుంచి 28 శాతం వరకు రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం బీసీలకు దక్కే రిజర్వేషన్ 22-23 శాతం మాత్రమే. బీసీ జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ పెంచాలంటే పార్లమెంటులో చట్ట సవరణ చేయడంతో పాటు 9వ షెడ్యూల్‌లో పేర్కొనాల్సిందే. ఈ మేరకు సమగ్ర వివరణతో కూడిన నివేదికను బూసాని కమిషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు పెంచడానికి వీలుగా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి, కేంద్రానికి పంపనున్నట్లు తెలిసింది. అలాగే ఎస్సీ వర్గీకరణపైనా అసెంబ్లీలో చర్చించి, నిర?యం తీసుకోనున్నట్లు సమాచారం.

**బడ్జెట్ సమావేశాల్లోపే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు?**

సర్పంచ్ ఎన్నికలకు ముందే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తయినా తమకు ఇంకా పదవులు దక్కకపోవడంపై క్షేత్రస్థాయి నేతల్లో కొంత అసహనం ఉంది. స్థానిక ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలంటూ వారు పార్టీ రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి చేస్తున్నారు. దీంతో పార్టీ గుర్తుపై జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలనే ముందుగా నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఆ తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలే స్థానిక ఎన్నికల ముందు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. సీఎం మాత్రం ఈ రెండు అంశాల్లోనూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అయితే అందుకు పార్లమెంటులో చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని అసెంబ్లీ ద్వారా ప్రజల ద ృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ చర్చలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులనూ భాగస్వాములను చేసి.. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించనున్నారు. పార్లమెంటు సమావేశాలు ఈ నెల 11 వరకు జరగనున్న నేపథ్యంలో అసెంబ్లీ తీర్మానాన్ని బుధవారం కేంద్రానికి పంపనున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై దాఖలైన పిటిషన్ల మీద విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఎప్పటిలోగా ఎన్నికలు నిర్వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీనికి రేవంత్ సర్కారు సమాధానం ఇవ్వాల్సి ఉంది. మరోవైపు స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు పెండింగ్‌లో పడిపోతున్నాయి. ఈ క్రమంలో పార్లమెంటు బడ్జెట్ తొలి సెషన్ ముగిసే వరకూ ప్రభుత్వం వేచి చూడనుంది. ఆలోగా స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంపుపై కేంద్రం స్పందించకపోతే పాత రిజర్వేషన్ల ప్రకారమే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ పక్షాన బీసీలకు 42 శాతం టికెట్లను కేటాయించే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డ మాజీ మంత్రి బొత్స

**బీహార్ కు భారీగా లబ్ధి.. మరి ఏపీకి ఏమిచ్చిందని ప్రశ్న**
**టీడీపీకి రాజకీయ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవంటూ విమర్శ**
**రాష్ట్రంలో కూటమి సర్కారు ఉన్నా అందులో టీడీపీకి పదహారు మంది ఎంపీలు ఉన్నా నిధులు తీసుకురాలేకపోయారని మండిపాటు**

కేంద్ర ప్రభుత్వం శనివారం లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఏపీకి నిధులు కేటాయించకపోవడం దురద ృష్టకరమని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బీహార్ కు కేంద్రం వరాల జల్లు కురిపించిందని గుర్తుచేస్తూ.. రాష్ట్రంలో కూటమి సర్కారే ఉన్నా, అందులో టీడీపీకి పదహారు మంది ఎంపీలు ఉన్నా నిధులు తీసుకురావడంలో వారంతా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ కూడా భాగస్వామ్య పార్టీనే అని బొత్స గుర్తుచేశారు. అయితే, టీడీపీకి రాజకీయ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని ఈ బడ్జెట్ తో తేలిపోయిందన్నారు. టీడీపీ ప్రాధాన్యాలు వేరే అని చెప్పారు. బీహార్ తో పోల్చుకుంటే ఏపీకి ఈ బడ్జెట్ లో దక్కిన వాటా శూన్యమని చెప్పారు. బడ్జెట్ ప్రసంగం ప్రారంభిస్తూ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురజాడ అప్పారావు కవిత 'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్' చదవడం సంతోషకరమని బొత్స చెప్పారు. ఏపీకి చెందిన మహాకవిని సభలో ప్రస్తావించారు కానీ రాష్ట్రానికి కేటాయింపులు మాత్రం మరిచిపోయారని విమర్శించారు. బడ్జెట్ లో అసలు ఏపీ ప్రస్తావనే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదించడంపైనా బొత్స మండిపడ్డారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తుంటే కేంద్రం దానిని 41 మీటర్లకు కుదిస్తూ నిధుల కేటాయింపునకు అంగీకరించిందని తెలిపారు. ఈ విషయాన్ని కూడా కొంతమంది నేతలు ఘనంగా చెప్పుకోవడం వింటుంటే చాలా బాధ అనిపించిందని బొత్స చెప్పారు.



# సంధ్య థియేటర్ ఎఫెక్ట్.. 'తండేల్' వేడుకకు నో ఎంట్రీ బోర్డ్..



'తండేల్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌పై 'పుష్ప 2' సంధ్య థియేటర్ ఎఫెక్ట్ పడింది. పబ్లిక్‌గా జరగాల్సిన వేడుకను కేవలం చిత్రయూనిట్ సమక్షంలో మాత్రమే జరుపుతున్నారు. ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరవుతుండటంతో.. ఈవెంట్‌ని పూర్తిగా మార్చేశారు. పబ్లిక్‌కు నో ఎంట్రీ బోర్డులు పెట్టేశారు. అసలు విషయం ఏమిటంటే.. యువసామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, డ్యాన్సింగ్ క్వీన్ సాయి పల్లవి జంటగా.. 'కార్తికేయ 2'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకున్న చందూ మొండేటి రూపొందిస్తోన్న చిత్రం 'తండేల్'. ఈ సినిమాపై ఇటీవల జరిగిన సంధ్య థియేటర్ ఎఫెక్ట్ బాగా పడింది. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేశారు. ఇప్పటికే ఒకసారి వాయిదా పడిన ఈ వేడుక.. ఆదివారం ఎటువంటి హడావుడి లేకుండా, కేవలం చిత్రయూనిట్ సమక్షంలోనే జరగబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీనికి కారణం మాత్రం 'సంధ్య' థియేటర్ ఘటనే. విషయంలోకి వస్తే.. ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించి ఉన్నారు. అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ ఈ 'ఐకానిక్ తండేల్ జాతర' పేరుతో నిర్వహిస్తున్న ప్రీ రిలీజ్ వేడుకకు పబ్లిక్ ఎవరూ రావద్దు అంటూ బోర్డులు పెట్టేశారు. ఈ వేడుకకు పబ్లిక్‌కు ఎంట్రీ లేదని, కేవలం ప్రసార మాధ్యమాలలో మాత్రమే ఈ వేడుకను చూడాలని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటనను విడుదల చేసింది.

ఈ ప్రకటనతో ఫ్యాన్స్ అంతా డిజప్పాయింట్ అవుతుంటే.. ఇది అల్లు అర్జున్ తీసుకున్న ముందు జాగ్రత్తగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంధ్య థియేటర్ ఘటన అల్లు అర్జున్‌ని ఎంతగా మార్చి వేసిందో అంటూ మరికొందరు కామెంట్స్ చేస్తుండటం విశేషం. మొత్తంగా అయితే.. 'పుష్ప 2' ఘన విజయం తర్వాత ఒక్క సక్సెస్ ఈవెంట్ కూడా మేకర్స్ నిర్వహించలేదు. ఆ సినిమా సక్సెస్ తర్వాత అల్లు అర్జున్ అటెండ్ అవుతున్న అఫీషియల్ ఫంక్షన్ ఇదే కావడంతో.. ఫ్యాన్స్ ఈ వేడుకకు భారీగా రావాలని ప్లాన్ చేసుకున్నారు. కానీ, చివరి నిమిషంలో ఈ వేడుకను కేవలం చిత్రబ ృందం సమక్షంలోనే నిర్వహించాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు.

# అబ్బాయిల్లో ఏం నచ్చుతుందంటే...

అక్క జాహ్నవి కపూర్ నాకు ఒకరకంగా తల్లిలాంటిది. ఆమె నా పట్ల అనుక్షణం ప్రేమతోనే ఉంటుంది. చిన్నదాన్ని కాబట్టి నేను కాస్త అల్లరి చేసినా అదే ప్రేమను కనబరుస్తుంది. నా ఆలోచనలు, ఆనందాన్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తుంది అలనాటి అందాలతార శ్రీదేవి (%ూతీఱవవజఱ%) పెద్ద కూతురు జాహ్నవి కపూర్ (%ఝఱఅష్ట్రఙఱ ఖఱజూశీశీతీ%) మాత్రమే కాదు.. ఇప్పుడు ఆమె రెండో కూతురు ఖుషీకపూర్ (%ఖష్ట్రబంష్ట్రఱ ఖఱజూశీశీతీ%) కూడా హీరోయిన్‌గా అద ృష్టాన్ని పరీక్షించుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఇప్పటికే ఆమె తొలి చిత్రం 'ది ఆర్చీస్' (2023) విడుదల కాగా, తాజాగా 'లవ్‌యప' (%శ్రీశీజమ్ఝజూఝ%) విడుదలకు సిద్ధమయ్యింది. ఇది తమిళంలో సూపర్‌హిట్ అయిన 'లవ్ టుడే'కు రీమేక్. ఈ సందరరేగా కపూర్ బ్యూటీ చెబుతున్న కబుర్లివి... అక్క జాహ్నవి కపూర్ నాకు ఒకరకంగా తల్లిలాంటిది. ఆమె నా పట్ల అనుక్షణం ప్రేమతోనే ఉంటుంది. చిన్నదాన్ని కాబట్టి నేను కాస్త అల్లరి చేసినా అదే ప్రేమను కనబరుస్తుంది. నా ఆలోచనలు, ఆనందాన్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తుంది. బోలెడు సలహాలిస్తుంది. మా నాన్న (బోనీ కపూర్) కూడా ఎల్లవేళలా మమ్మల్ని సురక్షితంగా, సంతోషంగా ఉండేలా చూస్తాడు. అసాధ్యాలను సుసాధ్యాలుగా ఎలా మార్చుకోవచ్చో నేను ఆయన నుంచే నేర్చుకున్నా.





సమయపాలన అనేది నా ద ృష్టిలో చాలా ముఖ్యం. దురద ృష్టవశాత్తు మా కుటుంబంలో నేనొక్కదాన్నే సమయపాలన పాటిస్తాను. ఫలానా చోటుకు వస్తున్నానని మాట ఇస్తే కనీసం పావుగంట ముందే అక్కడ ఉండేందుకు ప్రయత్నిస్తా. ఎదుటివారి సమయాన్ని వ ృథా చేసే సంస్క ృతి మంచిది కాదు. నా తొలి చిత్రం 'ఆర్చీస్' కోసం వర్క్‌షాప్ పెడితే, నేను అందరి కన్నా ముందే అక్కడ ఉండి, అందరి కోసం వేచి చూసేదాన్ని. మేకప్ ఆర్టిస్ట్ నుంచి, హెయిర్ స్టయిలిస్ట్ దాకా అందరి సమయం ముఖ్యమే. సమయపాలన పాటిస్తూ, వ ృత్తిని ఎవరైనా సరే గౌరవించాల్సిందే.

**సోషల్ మీడియాను పట్టించుకోను** కర్రలు, రాళ్లతో దాడి చేస్తే శరీరంలోని ఎముకలు మాత్రమే విరుగుతాయి. కానీ సోషల్ మీడియాలో పలువురు పదాలతో మానసికంగా చేసే గాయాలు ఎప్పటికీ మానవు. నేను చాలా చిన్నప్పటి నుంచే ఎన్నో మాటలు వింటూ పెరిగాను కాబట్టి... ప్రస్తుతం వాటి గురించి అసలు పట్టించు కోను. నా గురించి ఎవరేమనుకున్నా... నా పని విధానాన్ని మార్చుకోను. నా గొంతు బాగుండదని కొందరు కామెంట్ చేస్తారు. దాన్ని మరింత బాగు చేసుకునేందుకు ప్రయత్నిస్తా కానీ నిరాశ మాత్రం చెందను. చర్మాన్ని మందం చేసుకుని ముందుకు సాగడమే.

**ఎవరి స్టయిల్ వారిదే...** సినిమాల్లో నా దారి నాదే... అక్క దారి అక్కదే. అలాగే ఫ్యాషన్, స్టయిలింగ్ కూడా వ్యక్తిగతంగానే ఉంటుంది. కాకపోతే ఒకరి నుంచి మరొకరం స్ఫూర్తి పొందుతుంటాం. మేము తరచూ ఒకరి వార్డ్‌రోబ్ మరొకరం చూస్తుంటాం. బ్యూటీ విషయానికొస్తే నా బ్యాగులో ఎప్పుడూ లిప్‌స్టిక్, మస్కారా ఉండాల్సిందే. పగలైనా, రాత్రయినా పెదవులకు లిప్‌స్టిక్ అద్దుతూనే ఉంటా. చెంపలు మెరిసేందుకు క్రీమ్ బ్లష్ చేస్తుంటా.

**కమ్యూనికేషన్ బాగుండాలి** అబ్బాయిలు రూడ్‌గా ఉంటే నాకు అస్సలు నచ్చదు. నువ్వు ఎదుటివారిని ఎలా చూస్తున్నావన్నది చాలా ముఖ్యం. అబ్బాయిల ప్రవర్తన గౌరవప్రదంగా లేకుంటే నేను వారివైపు కన్నెత్తి కూడా చూడను. దయాగుణంతో ఉండేవారే నాకు బాగా నచ్చుతారు. మరో విషయం ఏమిటంటే... కమ్యూనికేషన్ స్పష్టంగా బాగుండాలి. ఎందుకంటే కమ్యూనికేషన్ అనేది సంబంధాలను కలుపుతుంది... బ్రేక్ కూడా చేస్తుంది. పార్ట్‌నర్‌తో సరిగా కమ్యూనికేట్ చేయగలిగితే అదే పెద్ద విజయం.

## జాన్వీ కపూర్ కండోమ్ యాడ్‌కు పరెూక్ట్.. కండోమ్ సంస్థ అధినేత

అతిలోకసుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్‌పై ఓ కండోమ్ కంపెనీ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఈ వ్యాఖ్యలు చేసిన సదరు అధినేతపై జాన్వీ కపూర్ అభిమానులు మండిపడుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఇప్పుడిప్పుడే నటిగా నిలదొక్కుకుంటోంది. బాలీవుడ్‌లో ఆమె చేసిన ప్రయత్నాలేవీ సఫలం కాకపోవడంతో.. సౌత్‌పై కన్నేసిన ఆమె.. ఇక్కడ వరుస అవకాశాలను దక్కించుకుంటూ బిజీ హీరోయిన్‌గా మారారు. ఇటీవల ఆమె నటించిన 'దేవర' సినిమా భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఆ వెంటనే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న 'ఆర్‌సి16'లోనూ హీరోయిన్‌గా సెలక్ట్ అయింది. సౌత్‌లో మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. శ్రీదేవి తరహాలోనే సౌత్‌లో స్టార్ హీరోయిన్ దిశగా దూసుకెళుతున్న ఆమెపై.. ఓ కండోమ్ కంపెనీ అధినేత తాజాగా కొన్ని సంచలన కామెంట్స్ చేశారు. ప్రముఖ ఫార్మా కంపెనీ మ్యాన్‌కైండ్ ఫౌండర్ రాజీవ్ జునేజా.. తాజాగా రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో ప్రసంగించారు. ఈ పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ.. తన కంపెనీ నుండి వచ్చే మ్యాన్‌ఫోర్స్ కండోమ్ యాడ్‌కు జాన్వీకపూర్ అయితే పరెూక్ట్‌గా సరిపోతుందనేలా కామెంట్స్ చేశారు. హీరోయిన్స్‌లో జాన్వీ కపూర్, హీరోలలో రణ్‌బీర్ కపూర్ అయితే తమ కంపెనీ కండోమ్ యాడ్‌కు పరెూక్ట్ ఫిగర్స్ అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ఇంతకు ఇదే కంపెనీకి సన్నీలియోన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేవారు. ఆమె తర్వాత బాలీవుడ్ నటుడు కార్తీక్ ఆర్యన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. సన్నీలియోన్‌ని కాదని కార్తీక్ ఆర్యన్‌ను ఈ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా పెట్టుకోవడానికి కారణం.. కండోమ్ విషయంలో మహిళలే కాదు.. పురుషులు కూడా ముఖ్యమే అని చెప్పడం కోసమే. లైంగిక చర్యలకు అవతలి వ్యక్తి అనుమతి ముఖ్యమని చెప్పడంలో కార్తీక్ ఆర్యన్, మ్యాన్‌ఫోర్స్ విజయం సాధించాయని రాజీవ్ జునేజా చెప్పుకొచ్చారు. కార్తీక్ ఆర్యన్ కాకుండా మరో సెలబ్రిటీ ఎవరైతే ఈ యాడ్‌కు బాగుంటారనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. "కండోమ్ యాడ్ కోసమే కాదు.. మరే ఇతర యాడ్ కోసమైనా జాన్వీ కపూర్ పరెూక్ట్‌గా సూటవుతుంది. ఆమె అందరి కంటే బెస్ట్ ఛాయిస్" అని రాజీవ్ జునేజా స్పష్టం చేశారు. మేల్ యాక్టర్స్‌లో అయితే రణ్‌బీర్ కపూర్, లక్ష్య రాఘవ్ ('కిల్' మూవీ ఫేమ్) అయితే బాగుంటారని అన్నారు. ఇంకా తమ కంపెనీ నుండి వచ్చే ప్రెగా న్యూస్ ప్రెగ్నెన్సీ కిట్ యాడ్ కోసం అయితే అనుష్క శర్మ లేదంటే దీపికా పదుకునే బాగుంటారని రాజీవ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.




## ఫెఫ్సీకి పోటీగా మరో కార్మిక సంఘం!

తమిళ చిత్రపరిశ్రమలో మరో సినీ నిర్మాణ కార్మికుల సంఘం పురుడు పోసుకోనుంది. ప్రస్తుతం 23 సంఘాలతో కూడిన దక్షిణ భారత సినీ నిర్మాణ కార్మికుల సమ్మేళనం ఫెఫ్సీకి తమిళనాడు సినీ నిర్మాతల మండలికి మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. దీంతో గతంలో ఈ రెండు సంఘాల మధ్య అవగాహన ఒప్పందాన్ని రద్దు చేసినట్టు 2024 డిసెంబరు 20వ తేదీన ఫెఫ్సీ అధికారికంగా వెల్లడించింది. అలాగే, గత నెల 27న కూడా ఒప్పంద రద్దు అయినట్టు మరోమారు ప్రకటించింది. ఇది నిర్మాతల మండలికి ఆగ్రహం తెప్పించింది. ఇక నుంచి తమకు అనుకూలంగా ఉండే సినీ నిర్మాణ కార్మికులను ఉపయోగించుకుని సినిమాలు తీసుకోవచ్చని నిర్మాతల మండలి ప్రకటించింది.

ఇందుకోసం 'తమిళనాడు సినీ నిర్మాణ కార్మికుల సమ్మేళనం' పేరుతో కొత్తగా ఒక సంఘాన్ని స్థాపించనున్నట్టు ప్రకటించింది. దీనికి సంబధించిన అధికారిక ప్రకటన పత్రికల్లో విడుదల చేస్తామని, ఈ సంఘంలో చేరదలచిన కార్మికులు ప్రకటనలో పేర్కొనే చిరునామాలో సంప్రదించాలని నిర్మాతల మండలి కోరింది. ఈ ప్రకటనను అనేక మంది నిర్మాతలు స్వాగతించారు. అయితే, ఫెఫ్సీ పెద్దలు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఈ కొత్తగా ఏర్పాటైన సంఘంపై కోలీవుడ్‌లో హాట్ హాట్‌గా వార్తలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు అసలు ఫెఫ్సీ ఎలాంటి నిర?యం తీసుకుంటుందో అని కొందరు నిర్మాతలు సైతం వేచి చూస్తున్నారు. మొత్తంగా అయితే కోలీవుడ్‌లో ఇదొక కాంట్రవర్సీగా మారింది.

## హ్యాట్రిక్ కాంబో.. మళ్లీ నాని సినిమాకు ఆ మ్యూజిక్ డైరెక్టరే..





నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ (%ూూు%  సినిమాస్) నిర్మాత సుధాకర్ చెరుకూరి 'దసరా' బ్లాక్ బస్టర్ విజయం తర్వాత 'ది ప్యారడైజ్' కోసం మరోసారి కొలాబరేట్ అయ్యారు. ఈ నూతన చిత్రం త్వరలో ప్రారంభం కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. హీరో నాని కూడా తన పాత్ర కోసం రెడీ అయ్యేందుకు ఇంటెన్స్‌గా జిమ్‌లో వర్కవుట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓ సెన్సేషనల్ అప్డేట్‌ని టీమ్ విడుదల చేసింది. ఆ అప్డేట్ మరేదో కాదు.. ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్, రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా ఎంపికైనట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'జెర్సీ, గ్యాంగ్‌లీడర్' హిట్స్ తర్వాత నాని, అనిరుధ్ కలిసి పనిచేస్తున్న మూడవ చిత్రమిది. వారు చేసిన గత రెండు సినిమాలు మ్యూజికల్ హిట్స్‌గా నిలవడంతో ఇప్పుడీ ప్రాజెక్ట్‌పై అంచనాలు భారీగా వున్నాయి. అనిరుద్ ఈ ప్రాజెక్ట్‌లో ఓకే అయినట్లుగా నాని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే.. అనిరుద్ కూడా సోషల్ మీడియాలో తన ఆనందాన్ని తెలియజేశారు. "మేము మా హ్యాట్రిక్ కోసం పని చేయబోతున్నాం. ఇదొక అదుతేం అవుతుంది. ప్యారడైజ్ ఇప్పుడు %చీ%'%ూఅఱ%'%ానవశ్రీఝ% సినిమా. అనిరుద్‌కు స్వాగతం" అని నాని పోస్ట్ చేస్తే.. "ఇది నాకెంతో స్పెషల్. మై డియర్ నాని, శ్రీకాంత్ వెర్రిగా పోదాం" అని అనిరుద్ పోస్ట్ చేశారు. శ్రీకాంత్ ఓదెల పవర్ ఫుల్ లార్జర్ దెన్ లైఫ్ కథను ఇంటెన్స్ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమాను రెడీ చేసినట్లుగానూ, ఇది నానిని పూర్తిగా కొత్త, మాస్-డ్రైవ్ అవతార్‌లో ప్రజెంట్ చేయనుందని తెలుస్తోంది. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని గ్రాండ్ స్కేల్‌లో నిర్మించనున్నారు. ఈ చిత్రం ఇప్పటివరకు నాని యొక్క మోస్ట్ హై బడ్జెట్ వెంచర్‌గా తెరకెక్కనుంది.

## 'బ్రహ్మ ఆనందం' మూవీ రెచ్చిపోవాలే లిరికల్ సాంగ్

చాలా గ్యాప్ తర్వాత బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్రహ్మ ఆనందం'. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ మంచి స్పందనను రాబట్టుకోవడమే కాకుండా.. అందరికీ ఎమోషనల్ టచ్ ఇచ్చాయి. ఫిబ్రవరి 14న విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్రం నుండి తాజాగా 'రెచ్చిపోవాలే' అనే మాస్ సాంగ్‌ని మేకర్స్ వదిలారు. 'మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద' వంటి హిట్ చిత్రాలతో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రేక్షకుల్లో మంచి మార్కులు సంపాదించుకుంది. హ్యాట్రిక్ హిట్ల తర్వాత ప్రస్తుతం ఓ సున్నితమైన అంశంతో 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రంతో అందరినీ ఎంటర్టైన్ చేసేందుకు వస్తోంది. సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్‌కి ఇది నాలుగో ప్రాజెక్ట్. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సావిత్రి, ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు %=ఒం% నిఖిల్ తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మించారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'బ్రహ్మ ఆనందం' నుంచి ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ రాబట్టుకోగా.. తాజాగా ఈ మూవీ నుండి ఓ మాస్ నెంబర్‌ని మేకర్స్ వదిలారు. 'రెచ్చిపోవాలే' అంటూ వచ్చిన ఈ పాటలో గ్రామాల్లో జాతర అంటే ఎలా ఉంటుందో.. ఆ సందడి ఎలా ఉంటుందో చూపించబోతోన్నారు. శాండిల్య పిసాపాటి బాణీ, శ్రీ సాయి కిరణ్ సాహిత్యం, సింగర్ సాకేత్-శాండిల్య గాత్రం ఈ పాటకు అదనపు ఆకర్షణ. ఇక ఈ పాటలో రాజా గౌతమ్ ఎనర్జిటిక్ స్టెప్పులు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి.

## మీరు ఏదైనా అనుకోండి.. నాకు అనవసరం..




వరుసగా అగ్ర హీరోలకు సంబంధించిన ప్రశ్నలు ఎదురవ్వడంతో హీరోయిన్ పూజాహెగ్డే (%ూశీశీయిు ఎవష్ట్రఎవ%) అసహనానికి గురైంది. తాజాగా ఆమె కథానాయికగా నటించిన బాలీవుడ్ చిత్రం 'దేవా' (%ణవఙఝ%). ఇటీవల విడుదలైన ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పూజాహెగ్డే, నటుడు షాహిద్ కపూర్ (%ూష్ట్రఝష్ట్రఱఅ ఖఱజూశీశీతీ%) ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అగ్ర హీరోల చిత్రాల్లో నటించడంపై పూజా హెగ్డేను ప్రశ్నించగా ఆమె ఆగ్రహానికి గురయ్యారు. 'బాలీవుడ్ స్టార్ హీరోలైన సల్మాన్ ఖాన్, హ ృతిక్ రోషన్, రణ్‌వీర్ సింగ్, షాహిద్ కపూర్ వంటి స్టార్ హీరోల చిత్రాల్లో నటించడాన్ని లక్‌గా భావిస్తున్నారా? ఆ చిత్రాలకు మీరు అర్హులు అని అనుకుంటున్నారా?" అని విలేకరి ప్రశ్నించాడు. "నేను నటించిన ప్రతి చిత్రానికి నేను అర్హురాలినే. తమ చిత్రాల్లోకి నన్ను ఎంపిక చేసుకోవడంపై దర్శక నిర్మాతలకు కొన్ని కారణాలుంటాయి. ఏదైనా అవకాశం వచ్చినప్పుడు దానికి అనుగుణంగా సన్నద్ధమై పూర్తి స్థాయిలో ఆ క్యారెక్టర్‌కు న్యాయం చేయాలి. అలా చేస్తే అద ృష్టం వరించినట్లే అనుకుంటాను. నా జీవితంలో అదే జరిగింది.. జరుగుతుంది. ఒకవేళ మీరు అద ృష్టం వల్లే నాకు ఈ అవకాశాలు వచ్చాయనుకుంటే.. నేను ఏ మాత్రం బాధపడను. అలాగే అనుకోండి" అని ఆగ్రహంగా మాట్లాడారు. "మీరు సినిమాలు ఎలా ఎంచుకుంటారు? స్టార్ హీరోల చిత్రాలైతేనే చేస్తారా?" అని విలేకరి ప్రశ్నించగా స్టార్ హీరోల గురించి వరుస ప్రశ్నలు వేయడంపై పూజాహెగ్డే ఆగ్రహానికి గురయ్యారు. "అసలు మీ సమస్య ఏంటి?" అని ప్రశ్నించారు. వాతావరణం కాస్త హీటెక్కుతోందని భావించిన షాహిద్ కపూర్ వెంటనే సరదాగా మాట్లాడారు. "నువ్వు యాక్ట్ చేసిన స్టార్ హీరోలంటే అతడికి ఇష్టం అనుకుంటా. అతడు కూడా ఆ హీరోల పక్కన యాక్ట్ చేయాలనుకుంటున్నారు. అందుకే నీ నుంచి సలహాలు తీసుకుంటున్నట్లు ఉన్నారు" అని జోకులు వేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com